రూ.25/-

పేజీలు : 52

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 26 సంచిక : 4 ఏప్రిల్ 2025



## హెడ్గేవర్‌కు ప్రధాని మోదీ నివాళి



పాడ్‌క్యాస్ట్‌లో ప్రధాని సంభాషణ



జమిలి ఎన్నికలపై సదస్సు



ఎమ్మెల్సీగా సోమువీర్రాజు

# భాజపా కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు









భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మార్చి 30న విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం లో శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సర వేడు కలు ఘనంగా జరిగాయి. శ్రీమార్తి శివరామ యజ్ఞ నారాయణ శర్మ పంచాంగ శ్రవణం చేసి రాష్ట్ర స్థితిగతులను వివరించడంతో పాటు రాశు ల వారీ ఫలితాలను విశ్లేషించారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే వై.సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) మాట్లాడుతూ ఉగాది అంటేనే తెలుగువారి పండు గ అన్నారు. ఉగాదితో తెలుగువారికి కొత్త సంవ త్సరం ప్రారంభం అవుతుందని చెపుతూ మన పూర్వీకులు ఆనాడే కాలగమనాన్ని గుర్తించి సమ య విభజన చేసారనేది పంచాంగ శ్రవణం ద్వారా స్పష్ట మవుతోందని చెప్పారు. అందుకే ఉ గాది ప్రపంచానికి విజ్ఞాన శాస్త్రాన్ని అందిస్తోం దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగం గా తెలుగు భాషా పండితులు నాగరాజు, సీని యర్ పాత్రికేయులు శ్రీశైలం రమేష్‌బాబు, అమ్మా సేవా ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఆర్ మాధవ్, యోగా గురువు కె.శ్రీనివాసు ఎమ్మెల్యే సుజనా చౌదరి, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్య దర్శి మధుకర్ చేతుల మీదుగా ఉగాది పురస్కా రాలు అందజేశారు. అనంతరం ప్రతి నెలా ఆఖరి ఆదివారం ప్రసారమయ్యే ప్రధాన మంత్రి మన్కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నేతలు వీక్షిం చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్య దర్శి నాగోతు రమేష్ నాయుడు, 20సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ నేతలు ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, మువ్వల వెంకట సుబ్బయ్య, మాదల రమేష్, నరసరాజు, గాయత్రి, సోషల్ మీడియా సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 26 సంచిక : 4 ఏప్రిల్ 2025

## లోపలి పేజీల్లో


- వక్ఫ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం 4
- ఎన్‌డిఏ డబుల్ ఇంజన్ సర్కార్ 6
- ఒకే దేశం- ఒకే ఎన్నిక' దేశానికి ఉపయోగం 8
- జమిలి ఎన్నికలే మేలు 10
- టీబీ కేసుల తగ్గుదలపై హర్షం 12
- మెరుగైన వైద్యసేవలే లక్ష్యం 16
- రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా 18
- జమిలి గొప్ప ఎన్నికల సంస్కరణ 20
- సర్కారీ సహకార్ ట్యాక్సీ 22
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తిసాయం 24
- ఎమ్మెల్సీగా సోమువీర్రాజు ఎన్నిక 26
- రాష్ట్రాన్ని వైకాపా తీవ్రంగా నష్టపరిచింది 28
- ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయం సందర్శన 30
- రాజ్యాంగ లక్ష్యాలను సాకారం చేసే వికసిత భారత్ 32
- వేర్పాటువాదంపై పోరాటానికి సహకారం 34
- వృథాకు కళ్లెం... ప్రగతికి బీజం 36
- విశ్వసనీయతే ప్రజాబలం 38
- జాతీయోద్యమానికి నూతన జవసత్వాలు 42
- నీటి సంరక్షణ అత్యంత ఆవశ్యకం 44
- జాతీయ ఆరోగ్య మిషన్ అద్భుత విజయాలు 46
- లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటోన్న భారత్ 48


మీ వార్తలు, సంబంధిత ఫోటోలు, ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్
Kamalavani 2017@ gmail.com

Published and Printed by
NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

### ముస్లింల హక్కుల పరిరక్షణకే బిల్లు

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు-2024 (యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (ఉమీద్)ను ఇరుసభల్లో ఆమోదించారు. ఈ బిల్లుపై సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించింది. 288–232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది. తర్వాత దీనిని రాజ్యసభలోనూ ప్రవేశ పెట్టగా అక్కడ కూడా 122–98 ఓట్లతో ఆమోదంపొందింది. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా మంత్రి కిరణ్ రిజుజు ఈ బిల్లు ఆవశ్యకతను గురించి తెలియచెబుతూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను బలంగా తిప్పికొట్టారు. ఆయనతో పాటు కేంద్రమంత్రి అమిత్‌షా , జేపీ నడ్డా సహా పలువురు కేంద్రమంత్రులు, సభ్యులు బిల్లు ఔన్నత్యాన్ని వివరించారు. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.


పేద ముస్లింలకు ఆర్థిక సహాయం, ఇతర సంక్షేమ కార్యక్రమాల కోసం ముస్లిం ధనవంతులు ఇచ్చిన ఇనాముల నిర్వహణకు వక్ఫ్ బోర్డు ఏర్పాటైంది. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తుల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసింది. అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చు. కాని బోర్డు లక్ష్యాలు మాత్రం నెరవేరలేదు. ముస్లిం పేదలకు సంక్షేమ ఫలాలు దక్కలేదు. బోర్డులోని లోపాలను ఆసరాగా తీసుకుని దీనిని స్వలాభం కోసం వినియోగించుకుంటున్నారు. వందల కోట్లు సంపాదిస్తున్నారు. దానికితోడు దీని అపరిమిత ఆధికారాలతో అన్యుల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. ఈ లోపాలు, అపరిమిత అధికార దుర్వినియోగానికి అడ్డుకుని, దాని లక్ష్యాలకు అనుగుణంగా ఉపయోగపడేలా చేసేందుకు ఈ ఉమీద్ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చారు. వక్ఫ్ ఆస్తుల ద్వారా లభించే ఆదాయాన్ని పేద ముస్లింల సంక్షేమానికి ఉపయోగించాలనేది ప్రభుత్వం నిర్ణయం.

అయితే రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి. విపక్షాలు విమర్శిస్తున్నట్లు ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ఆరోపణలనూ అర్థరహితం. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుంది. ఇక ఇప్పుడు వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయి. వక్ఫ్ అనేది నిరుపేద ముస్లిం సంక్షేమం కొసమే ఉపయోగపడాలి తప్ప దొంగలకోసం కాదని పేర్కొన్న అమిత్‌షా హెచ్చరిక ఆహ్వానించదగ్గది.

# వక్ఫ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం



వక్ఫ్ సవరణ బిల్లు-2024ను పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ముస్లింల హక్కులను హరించేందుకు ఈ బిల్లును తీసుకువచ్చారన్న విపక్షాల విమర్శలను కేంద్ర ప్రభుత్వం బలంగా తిప్పికొట్టింది. కేంద్ర మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీకిరణ్ రిజిజు సభలో ఈబిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పై విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర హెంశా ఖ మంత్రి శ్రీ అమిత్‌షా ధీటుగా సమాధానం చెప్పారు. ముందుగా కిరణ్ రిజుజు మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు పేరును యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్ మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవ ల్‌పమెంట్ (యూఎంఈఈడీ-ఉమీద్)'గా మార్చి నట్లు వెల్లడించారు. సంయుక్త పార్లమెంటు కమి టీ (జేపీసీ) చేసిన అనేక సిఫారసులను కూడా బిల్లులో పొందుపర్చినట్లు తెలిపారు. జేపీసీ సిఫారసులను బిల్లులో చేర్చలేదన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమన్నారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని వెల్లడించారు. బిల్లుపై అర్ధరాత్రి వరకూ అధికార, ప్రతి పక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. అనంతరం మూజువాణీ ఓటుతో 'ఉమీద్'ను ఆమోదించేందుకు స్పీకర్ ప్రయత్నించారు. అందుకు విపక్షాలు అభ్యంతరం తెలపడంతో ఓటింగ్ జరిపారు. అనుకూలంగా 226, వ్యతిరేకంగా 163 ఓట్లు వచ్చాయి. విపక్ష సభ్యులు తాము ప్రతిపాదించిన ప్రతి సవరణపైనా ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు. అన్ని సవరణలపై ఓటింగ్ జరపడంతో ఆమోదం లభించేసరికి అర్ధరాత్రి దాటింది. బిల్లుపై చర్చ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ .ఈ బిల్లు మతానికి సంబంధించినదికాదని, కేవలం ఆస్తుల విషయాలకు సంబంధించినదేనని స్పష్టంచేశారు. వక్ఫ్ బిల్లులోని అత్యంత క్రూరమైన సెక్షన్ 40 రద్దు కానుందన్నారు. ఈ సెక్షన్ కారణంగా ఏ భూమినైనా తమదేనని ప్రకటించుకునే హక్కు వక్ఫ్ బోర్డు, ట్రైబ్యునల్‌కు ఉందని..దీన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాలకోసం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంతటి దారుణమైన సెక్షన్‌ను తాము తొలగించామని చెప్పారు. కొందరు ప్రతిపక్షనేతలు చెబుతున్నట్లుగా ముస్లిం వర్గాలకు చెందిన ఏ భూమినీ తాము లాగేసుకోబోమని స్పష్టం చేశారు. "పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతికోసం మోడీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆవర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యంచేసుకోరు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు హక్కులు దక్కుతాయి.




ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి అధికారితీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం" అని రిజిజు స్పష్టం చేశారు. "బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. 1954 లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. తాజా బిల్లును పరిశీలించిన జేపీసీకి అభినందనలు. ఈబిల్లు తీసుకురాకపోతే..కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు" అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ అన్నారు. దానికి స్పందనగానే రిజిజు ఈవ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు ఈ బిల్లు తోడ్పడుతుందని, వక్ఫ్ ఆస్తులన్నీ డిజిటల్ పోర్టల్‌లో ఉంటాయని, ఎవరూ ఆక్రమించేందుకు ఆస్కారం ఉండదని రిజిజు చెప్పారు.

## ముస్లింలకు మేలు చేసే బిల్లు

### అమిత్ షా హెూంమంత్రి

వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేయదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు. బిల్లుకు వ్యతిరేకంగా మైనారిటీలను రెచ్చగొడుతున్న వారిని తీవ్రంగా హెచ్చరించారు. భారత ప్రభుత్వం, పార్లమెంటు తీసుకువస్తోన్న ఈ చట్టాన్ని అందరూ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకుని కొందరు రూ. వందల కోట్లు ఆక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఉన్నది నిరుపేద ముస్లింల కోసమే కానీ దొంగల కోసం కాదని చెప్పారు. బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగా వక్ఫ్ చట్టానికి 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం అన్యాయమైన సవరణలు చేసిందని విమర్శించారు. ఆ మార్పులు చేయకపోతే నేటి బిల్లు అవసరమయ్యేది కాదని పేర్కొన్నారు. వక్ఫ్ భూముల విషయంలో అవినీతిని అడ్డుకొని, పేద ముస్లింల భూమిని కాపాడడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. వక్ఫ్ అంటే అరబిక్‌లో అల్లా పేరుతో దానం అని అర్థమని, అది దాతృత్వ కార్యక్రమని చెప్పారు. మీది కాని భూమిని దానం చేయడాన్ని దాతృత్వమని అనరని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సమాజ్



వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ "ప్రపంచంలో అతిపెద్ద పార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేక పోతోంది" అని బీజేపీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. దీనిపై అమిత్‌షా బదులిస్తూ "అఖిలేశ్ నవ్వుతూ ఓ విషయం చెప్పారు. నేను కూడా అలాగే సమాధానం ఇస్తా. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది. వారి నుంచే అధ్యక్షుడిని నియమించుకుంటారు. కానీ, మేం 12-13 కోట్ల మంది పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు అలాంటిదేం అక్కర్లేదు. ఎందు కంటే మరో 25 ఏళ్లు మీరే పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతారు" అన్నారు.

అవినీతి కూపాలుగా మారిన వక్ఫ్ బోర్డుల్లో సమూల మార్పులు వస్తాయని భాజపా ఎంపీ అనురాగ్ ఠాకుర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### దేశవ్యాప్తంగా 8.72 లక్షల వక్ఫ్ ఆస్తులు..

2004లో 4.9 లక్షల హెక్టార్లుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షల హెక్టార్లకు పెరిగాయన్నారు.వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లు. అయితే 2013 సవరణ తర్వాత ఆ ఆస్తుల ఆదాయం 3 కోట్లు పెరిగింది. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరింది. అంత భారీగా ఉన్న ఆస్తుల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోంది. ఆఆస్తుల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలి అని రిజిజు పేర్కొన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ఆస్తులు సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేదన్నారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్పూర్తిగా స్వాగతి స్తున్నారని మంత్రి వెల్లడించారు.

## మైనార్టీ మోర్చా వేడకలు




మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వక్ఫ్‌బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తంచేస్తూ వేడుకలు నిర్వహించారు.మోర్చా కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ జైజై మోడీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి ముస్లిం మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్‌బాజీ మాట్లాడుతూ దేశంలోని పేద ముస్లింలకు నిన్న ఆర్థికస్వాతంత్ర్యం వచ్చింది. ఎన్‌డిఏ కూటమి బ్రహ్మాండంగా మద్దతు పలికి ఆమోదం తెలిపింది ఈ బిల్లువల్ల పేద ముస్లింలకు న్యాయం జరుగుతుంది. దేశంలో వక్ఫ్ ఆస్తులు సుమారుగా 12000 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వక్ఫ్ ఆస్తులు బడా బాబుల కబంధ హస్తాల్లో ఇరుక్కుంది. దానిని మోడీ విడదీశారు. పేద ముస్లింలకు ఇప్పటి వరకు అన్యాయం జరిగింది. బిల్లు విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు బండారం బయటపడింది. చీకటి రోజని షర్మిల వ్యాఖ్యానించడం విచిత్రంగా ఉంది. ఇందిర ఎమర్జెన్సీ చీకటిరోజనే విషయం షర్మిల తెలుసు కోవాలి. నియంతృత్వం ఇందిరది, జగన్ పాలన చీకటి రోజు అని షర్మిల తెలుసు కోవాలన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం ఉంది. వక్ఫ్‌బోర్డు బిల్లు విషయంలో మిధున్ రెడ్డి పార్లమెంటులో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం. పేదలు ఆస్తులు మింగిన అరాచక వాదులు మిధున్ రెడ్డి, అవినాష్‌రెడ్డి వంటి వాళ్లను పార్లమెంటుకు వెళ్ళనివ్వకూడదు. అనంతరం రాష్ట్ర కార్యాలయంలో ముస్లిం మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాషా, మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖుద్దూస్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ రఫీ, షర్మిలా ఖాతూన్, దుర్గేష్, హుస్సేన్, కరీముల్లా, మౌలాలి, షేక్ సాంబ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న

# ఎన్‌డిఏ డబుల్ ఇంజన్ సర్కార్

### భాజపా సంస్థాగత సమావేశంలో అధ్యక్షురాలు పురందేశ్వరి వెల్లడి






రాష్ట్రాభివృద్ధికి ఎన్‌డిఏ డబుల్ ఇంజన్ సర్కార్ ఎడతెరపిలేని కృషి చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సంస్థాగత అంశాలు, రాజకీయ కార్యాచరణపై రాష్ట్రస్థాయి సమావేశం మార్చి 31న జరిగింది. సమావేశంలో జిల్లాల కొత్త అధ్యక్షులు, ఇన్చార్జిలు, రాష్ట్ర పదాధికారులు, కీలక నేతలు పాల్గొన్నారు. సమావేశాన్ని ప్రారంభించిన శ్రీమతి పురందేశ్వరి మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా సాగుతోందని చెప్పారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ముందుకెళుతూ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా పీ 4 విధానం ప్రారంభించిందదని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇస్తున్న ఆర్థిక సహాయం గురించి వివరించారు. ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టుకు రూ. 15వేల కోట్లు, అమరావతి రాజధానికి రూ. 12,500 కోట్లు, ఏడీబీ నుంచి రూ. 11 వేల కోట్లు హడ్కో రుణం ఇవ్వడమే ఇందుకు నిదర్శనమన్నారు. గుంతల మయమైన రోడ్లను బాగు చేసేందుకు పంచాయితీరాజ్ శాఖకు రూ. 4,800 కోట్లు, టాక్స్ డెవల్యూషన్ కింద రూ. 7,200 కోట్లు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. సీఎం చంద్రబాబు కేంద్రాన్ని ఏమడిగితే అవి సమకూర్చుతున్నట్లు ఆమెపేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలకు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. గత ఐదేళ్లు పాలించిన వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని ఆమె విమర్శించారు. కొత్త పెట్టుబడులు రాక యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. ఇసుక, మట్టి, మద్యం మాఫియాలతో వైసీపీ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని పేర్కొన్నారు. వీటిపై గట్టిగా గళం వినిపించిన పార్టీ బీజేపీ అన్నారు. గతంలో తాము లేవనెత్తిన అంశాలపై ఇప్పుడు కేసులు నమోదు కావడాన్ని బట్టి తమ వాదనలకు బలం చేకూరిందని పురందేశ్వరి చెప్పారు. ఐదేళ్ల కష్టాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోందన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎన్డీఏ కూటమి సుపరిపాలన అంది

స్తోందని పురందేశ్వరి చెప్పారు. మహా కూటమిలో భాగంగా మూడు పార్టీలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నాయని చెపుతూ ప్రజల్లో కూటమి పార్టీలు విశ్వాసం నింపాయని పేర్కొన్నారు. నేతల సహకారంతో 25 లక్షల మంది పార్టీ సభ్యత్వాలు తీసుకున్నట్లు చెపుతూ 21 లక్షల మంది క్రియాశీలక సభ్యులు, 2.18లక్షల మంది బూత్ స్థాయి కార్యకర్తలు ఉన్నారని అన్నారు. ఏపీలో బీజేపీకి మంచి ఆదరణ వస్తోందని ఆమె తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బిట్రా శివన్నారాయణ, గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపనా ఫౌండేషన్), బీజేపీ మీడియా రాష్ట్ర ఇన్చార్జి పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




## సమన్వయంతో ముందుకెళ్లాలి

క్షేత్రస్థాయిలో కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని పురందేశ్వరి జిల్లాల అధ్యక్షు లు, ఇన్చార్జిలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో బీజేపీ తెదేపా, జనసేన కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న విషయాన్ని వివరించారు. ఎన్డీఏ పక్షంగా కేంద్రంలో బీజేపీ ప్రధాన భూమిక పోషిస్తుండగా రాష్ట్రంలో తెదేపా కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. వీటిని దృష్టిలో ఉంచుకొని పొత్త ధర్మం పాటిస్తూ ముందుకెళ్లాలన్నారు. అదే సమయంలో కేంద్రం రాష్ట్రానికి అందిస్తోన్న సహాయ, సహకారాలు ప్రచారం చేయాలని సూచించారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

6న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. జిల్లా లు, నియోజకవర్గ స్థాయిల్లో పార్టీ పతాకాలు ఎగురవేసి సేవాకార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్‌లలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తూ ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాల్లో పార్టీ సభ్యత్వం, బూత్ కమిటీల ఎన్నికలు, ఇంకా పెండింగ్ కమిటీలు ఉంటే పూర్తి చేయడం వంటి పలు అంశాలపై నేతలకు స్పష్టత ఇచ్చారు. జిల్లాల వారీగా పార్టీ కార్యకలాపాలు, పటిష్టత పైనే పురందేశ్వరి సమీక్షించారు. సమావేశంలో బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, ఇతర కీలక నేతలు పాల్గొన్నారు.

♣♣♣



# ఒకే దేశం- ఒకే ఎన్నిక' దేశానికి ఉపయోగం




భారత రాజకీయాలు, ఎన్నికల్లో ఒకే దేశం –ఒకే ఎన్నిక విధానం గొప్ప సంస్కరణగా నిలుస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ మాజీ అధ్యక్షులు శ్రీ వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు మంచినీళ్లు తాగినంత సులభంగా పార్టీలు మారుతున్నారు..పార్టీ ఫిరాయింపులు నిషేధిస్తూ చట్టం తేవాలి.. పార్టీ మారిన వెంటనే పదవికి రాజీనామా చేయకపోతే వేటు పడేలా అందులో ఉండాలి..' అని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఒకే దేశం– ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావం'పై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. శివశంకర్ రావు అధ్యక్షతన మార్చి 29 విజయవాడలో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. 'ఉచితాల పేరుతో ఓట్లు వేయించుకుని, ప్రజల డబ్బు పంచుతూ నేతలు ఫొటోలు వేయించుకొంటున్నారు... రాష్ట్రాలు మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి.. ఆర్థిక పరిస్థితులు, ఆదాయ వనరులు అంచనా వేసిన తర్వాతే అప్పులు చేసేలా బ్రేకులు వెయ్యాలి' అని వెంకయ్య అభిప్రాయపడ్డారు. 'ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు జరిగినప్పుడు కేరక్టర్, కేలిబర్, కెపాసిటీ, కాండక్ట్ చూసి పార్టీలు అభ్యర్థులను, ప్రజలు తమ ప్రతినిధులను ఎంపిక చేసుకునేవారని గుర్తు చేశారు.

అయితే ఇప్పుడు క్యాస్ట్, కమ్యూనిటీ, క్యాష్, క్రిమినాలిటీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ప్రామాణికం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాజకీయపార్టీలు అభివృద్ధి, సంక్షేమ అజెండాతో ఎన్నికలకు వెళితే ఇప్పుడు అన్నీ ఫ్రీ ఫ్రీ అంటూ పార్టీల నాయకుల పేర్లతో వెళ్తున్నాయని అన్నారు. అన్నీ ఉచితం అంటూ ఓటర్లను ఆకట్టుకోవడానికి చేస్తున్న విన్యాసాలు ఏపీ, కర్ణాటక, తెలంగాణలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి ప్రభుత్వ ఖజానాను దిగజార్చాయని ఆవేదన చెందారు. విద్య, వైద్యం తప్ప ఏదీ ఉచితంగా ఇవ్వరాదని, చేపలు పట్టడం నేర్పించాలి తప్ప... చేపల కూర పంచరాదని హితవు పలికారు. 'ఒకే దేశం – ఒకేఎన్నిక' మనకు కొత్త కాదని, 1952 నుంచి 1967వరకూ పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయని వెంకయ్య గుర్తు చేశారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో ఒకేసారి ఎన్నికలు జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం శోచనీయమన్నారు. ఒకేసారి ఎన్నికలపై అవగాహన లేకపోవడమే వ్యతిరేకించడానికి కారణమని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలను రద్దు చేయడంతోనే ఒకే ఎన్నికల విధానం దెబ్బతిందని ఆయన తెలిపారు. దేశ అభివృద్ధికి ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు చెప్పారు. తరుచూ ఎన్నికలు జరుగుతుంటే సక్రమ పాలన ఉండదని తెలిపారు. తరుచూ ఆయా రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల వలన ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయని చెప్పారు. పైగా ఎన్నికల వ్యయం కూడా భారీగా పెరగుతుందని చెప్పారు. అప్పుడే మానవ వనరుల సర్దుబాటు సక్రమంగా జరిగి పాలన సజావుగా సాగుతుందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో కూడిన



సుపరిపాలన అందించగలరని ఆయన పేర్కొన్నారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ ఇదేమీ మోడీ ఆలోచన కాదనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. దేశంలో ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ఉంటే రాజకీయ పార్టీలు సైతం ప్రజోపయోగ, సమర్థమైన నిర్ణయాలు తీసుకోలేవని చెప్పారు. జమిలి ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల అభిప్రాయం అవసరం లేదని, స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఇందులో భాగమైతేనే అవసరమని వెంకయ్య స్పష్టం చేశారు.




అధ్యక్షత వహించిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ శ్రీ బి. శివశంకరరావు మాట్లాడుతూ "ఒకే దేశం- ఒకే ఎన్నిక" వలన అనేక



ప్రయోజనాలున్నాయని చెప్పారు. పాలన సజావుగా సాగుతూ దేశాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు రాజకీయ దురుద్దేశాలతో ప్రభుత్వాలను పడగొట్టడం వలన మధ్యంతర ఎన్నికలు వచ్చి "ఒకే దేశం- ఒకే ఎన్నిక" విధానం గాడితప్పిందని చెప్పారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గడంతో పాటు భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తవని చెప్పారు. పాలన సజావుగా సాగేందుకే తప్ప రాజకీయ దురుద్దేశంతో కూడిన నిర్ణయం కాదని ఆయన పేర్కొన్నారు. రాంనాథ్ కోవింద్ కమిటీ నివేదికలో కొన్ని సవరణలు చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ శివశంకరరావు తెలిపారు. ఇదే సమయంలో "ఒకే దేశం- ఒకే ఎన్నిక" నినాదాన్ని రామస్మరణ లాగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు వై.సత్యనారాయణ చౌదరి(సుజనా చౌదరి), డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, డాక్టర్ పీవీ పార్థసారధి, "ఒకే దేశం- ఒకే ఎన్నిక" రాష్ట్ర కన్వీనర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధులు వల్లూరు జయప్రకాశ్, యామినీ శర్మ పాల్గొన్నారు. నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో బీజేపీ నేతలు, వివిధ వర్గాల ప్రజలకు పాల్గొన్నారు.





# జమిలి ఎన్నికలే మేలు : కేంద్ర మాజీ మంత్రి మురళీధరన్

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా ధనం ఆదా అవుతుందని కేంద్ర మాజీ మంత్రి శ్రీవి. మురళీధరన్ తెలిపారు. ఇంత మొత్తాన్ని విద్య, వైద్య రంగాల అభివృద్ధి, ఇతర మౌలిక వసతులకు వినియోగించొచ్చని వివరించారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అంశంపై విజయవాడ లోని స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో అవగాహ న సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జమిలి ఎన్నికల అంశంపై పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిననివేదికను పార్లమెం టులో ప్రవేశ పెట్టారన్నారు. అది సంయుక్త పార్ల మెంటరీ కమిటీ పరిశీలనలో ఉందన్నారు. 1967 వరకు లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు ఒకేసారి జరిగేవని, ఆ తర్వాత అనేక కారణాల తో అలా జరగలేదన్నారు. తరచూ ఎన్నికలతో ప్రవర్తనా నియమావళి అమలు కారణంగా జాతీ య ప్రాజెక్టులు, రాష్ట్రాల్లోని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికావడం లేదన్నారు. జమిలి ఎన్నికలతో ఖర్చు తగ్గుతుందని, ప్రభుత్వ వనరు లు, భద్రతా బలగాలను సమర్థంగా వినియోగిం చుకోవడానికి వీలవుతుందన్నారు. ఒకే సారి ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్లు ఒకేసారి వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకుంటారని, లేని పక్షంలో పోలింగ్ శాతం భారీగా తగ్గి ప్రజాభిప్రాయా నికి వ్యతిరేక ఫలితాలకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. యువత ఆలోచనలు తెలు సుకోవడానికి దేశవ్యాప్తంగా ఇలాంటి చర్చలు జరుపుతున్నామన్నారు. దేశంలో 2029 సంవత్స రానికి ముందే నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికలు తరచూ జరగడం వలన రూ. 4-7 లక్షల కోట్లు ఖర్చు అవుతాయి, ONOE జిడిపిలో 1.5% తగ్గి స్తుంది. ఇది రూ. 4.5 కోట్లు అనగా 50% ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యయం, 33%





విద్యా వ్యయంతో సమానం. ఇది ఆర్థికవృద్ధిని పెంచి నివేదించబడని ప్రచార ఖర్చులను తగ్గిస్తుంది. ఎన్నికల అనంతరం ద్రవ్యోల్బణం తగ్గడానికి దారి తీస్తుంది. లెక్కల్లో చూపని నిధులను గుర్తించి ఎన్నికల ఖర్చులను ట్రాక్ చేస్తుంది నల్లధనం, అవినీతిని తగ్గిస్తుంది. ఆచరణ బృందం ఏర్పాటు: ONOE పై ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరుపుతోంది. ఎన్నికలను మరింత క్రమబద్ధీకరించే ఈ ప్రక్రియకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదు. ఏకీకృత ఓటర్ల జాబితా, అన్ని ఎన్నికలకు జూ×జ కొరకు, రాష్ట్ర అంశాలపై వాటి ప్రభావం కారణంగా ఆర్టికల్ 368 (2) క్రింద రాష్ట్రాల ఆమోదం కొరకు అవసరమైన సవరణలను ఉన్నతస్థాయి కమిటీ ప్రతిపాదించిందన్నారు. కార్యక్రమంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక కార్యక్రమాల రాష్ట్ర కన్వీనర్, వి. సూర్యనారాయణరాజు, కో కన్వీనర్ వి.జయప్రకాశా నారాయణ, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ జసింత, తక్షశిల ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, తరుణ్ కాకాని తదితరులు పాల్గొన్నారు.





# టీబీ కేసుల తగ్గుదలపై హర్షం



టిబి కేసుల తగ్గుదల, మరణాల సంఖ్యలో క్షీణతపై పార్లమెంటరీ చర్చలో రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి హర్షం వ్యక్తం చేసారు. కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి, సహాయ మంత్రి నాయకత్వాన్ని, శాఖ పనితీరును ప్రశంసించారు. భారతదేశంలో ట్యూబర్క్యులోసిస్ (టిబి) కేసులు 2015 నుంచి 17.7% తగ్గాయని, మరణాలసంఖ్య 21.4% తగ్గిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టిబి నివేదిక-2024 ప్రకారం ఈ తగ్గుదల నమోదైనట్లు తెలిపారు. పార్లమెంట్‌లో రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమం పురోగతి గురించి ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి సమాధానమిస్తూ, ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యాలతో టిబి నిర్ధారణ పరీక్షలు పెంచడం, మాలిక్యూలర్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌ల విస్తరణ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా టిబి చికిత్స సేవలను గ్రామ స్థాయికి విస్తరించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. టిబి కేసులను గుర్తించి తగిన చికిత్స అందించేందుకు 347 జిల్లాల్లో 100 రోజుల టిబి నిర్మూలన ప్రచారం కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత వర్గాలైన పట్టణ పేదలు, గిరిజనులు, ప్రమాదకర వృత్తుల్లో ఉన్న కార్మికులకు టిబి పరీక్షలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటోంది. అలాగే, నిక్షయ పోషణ యోజన కింద టిబి రోగులకు చికిత్స కొనసాగించేందుకు ప్రోత్సాహకంగా నెలకు రూ. 1,000 ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పురందేశ్వరి గిరిజన ప్రాంతాల్లో టిబి వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవల తీరు ఏవిధంగా ఉందని ప్రశ్నించారు. దీనికి స్పందించిన సహాయ ఆరోగ్య మంత్రి అనుప్రియా పటేల్, నిక్షయ వాహనాలు అనే మొబైల్ వైద్య యూనిట్లు ఏర్పాటు చేసి స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. 100 రోజుల టిబి ప్రచారం లో భాగంగా 11 కోట్లమంది, ముఖ్యంగా ప్రమాద స్థాయిలో ఉన్న ప్రజలు (హెచ్ఐవీ బాధితులు, మద్యం సేవించే వారు, పొగ త్రాగే వారు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో ఉన్నవారు) టిబి పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. బహుళ ఔషధ నిరోధక టిబి వ్యాధి వ్యాప్తి నేపథ్యంలో దీనిచికిత్స దీర్ఘకాలం ఉండటంతో రోగులు మధ్యలోనే వైద్యం ఆపేస్తున్నారని పురందేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రతిస్పందనగా, ఆరోగ్యమంత్రి పటేల్ కొత్త, కుదించిన ఆరు నెలల చికిత్స విధానం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇది మరింత ప్రభావవంతమైనదని, ప్రస్తుతం ఎండీఆర్ -టీబీ చికిత్స కేంద్రాల సంఖ్యను 126 నుంచి 826కి పెంచినట్లు వెల్లడించారు. అలాగే, ఔషధ నిల్వలపై నిరంతర నిఘా ఉంచి సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్నట్లు వివరించారు. భారతదేశం 2025 నాటికి సంపూర్ణ టిబి నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది.

## కూచిపూడి గ్రామాన్ని ప్రపంచ సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలి



శాస్త్రీయ నృత్యం కూచిపూడికి పుట్టినిల్లయిన కూచిపూడి గ్రామాన్ని సమగ్రాభివృద్ధి చేయాలని పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆమె లోక్‌సభ జీరో అవర్‌లో ఈ అంశం పై మాట్లాడారు. 'ఒకప్పుడు శాస్త్రీయ నృత్యానికి పేరుపొందిన ఈ గ్రామం ఇప్పుడు ప్రపంచ సాంస్కృతిక వారసత్వ కేంద్రంగా రూపాంతరం చెందింది. ఈ గ్రామం 16వ శతాబ్దానికి చెందిన ఎంతో మంది కళాకారులు, చారిత్రక ఆనవాళ్లకు గుర్తు. ప్రస్తుతం ఇక్కడ మౌలిక వసతులు లేక నాటి ఆనవాళ్లను తగిన రీతిలో నిక్షిప్తం చేయలేని పరిస్థితి. ఈలోపాన్ని అధిగమించడానికి అత్యాధునిక కళాప్రదర్శనల కేంద్రంతోపాటు, మ్యూజియం, రికార్డింగ్ స్టూడియోలు ఏర్పాటుచేయాలి. నృత్య ప్రదర్శనకు అవ సరమయ్యే దుస్తులు, నగల తయారీలో ఇక్కడి మహిళలు, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలి. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కూచిపూడిని ప్రపంచ సాంస్కృతిక ఆకర్షణీయ కేంద్రంగా మార్చేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి' అని పురందేశ్వరి డిమాండ్ చేశారు.




## మాతృభాషను మరవొద్దు

మాతృభాషను మరవకుండా ఇతరభాషలు నేర్చుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిత్తూరులోని ఎన్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మాతృభాష మన నేత్రాలని, ఇతర భాషలు కళ్లద్దాల్లాంటివన్నారు. కంటిచూపు ఉంటేనే కళ్లద్దాలు పని చేస్తాయని, అలా మాతృభాషను మరవరాదని స్పష్టం చేశారు. ఒక దేశ స్థితి తెలుసుకోవాలంటే అక్కడ మహిళల సంక్షేమం గురించి తెలుసుకోవాలని స్వామి వివేకానంద చెప్పారని గుర్తు చేశారు. నేడు మహిళలు పురుషులతో అన్నింటా సమానంగా ఉన్నారన్నారు. మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ మాట్లాడుతూ స్త్రీ తన నైపుణ్యంతో కుటుంబాన్ని ముందంజ వేయిస్తుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు సంధ్య, శ్రీరామ పేర్లతో సావిత్రమ్మ బంగారు పతకాలను పురందేశ్వరి అందజేసి అభినందించారు. అమెరికాకు చెందిన రాజశేఖరనాయుడు, స్వర్ణలత అందజేసే ఎన్పీసీ నాయుడు ఓసీ ఉపకార వేతనాలు 19 మందికి(రూ. లక్ష చొప్పున) ఆమె పంపిణీ చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం పురందేశ్వరిని సత్కరించింది. కళాశాల సీపీడీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి, చుడా చైర్పర్సన్ కఠారి హేమలత, ప్రిన్సిపల్ మనోహర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## చిత్తూరు జిల్లాలో అభివృద్ధి పరుగులు

కేంద్ర నిధులతో చిత్తూరు జిల్లాలో అభివృద్ధి పరుగులు తీస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. చిత్తూరులో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నార్త్ సౌత్ కారిడార్లో భాగంగా బెంగళూరు–చెన్నై నగరాల మధ్య చిత్తూరు జిల్లా పరిధిలో రూ.320 కోట్ల వ్యయంతో 85 కిలో మీటర్ల నాలుగు లేన్ల రహదారులు నిర్మించినట్లు తెలిపారు. చిత్తూరు నుంచి తచ్చూరు వరకు చెన్నై పోర్టు కనెక్టివిటీ కోసం రూ.3840 కోట్ల వ్యయంతో 116 కిలో మీటర్ల ఆరు లేన్ల రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయని



చెప్పారు. బెంగళూరు-చెన్నై మధ్య రూ.17,930 కోట్ల వ్యయంతో 260 కిలో మీటర్ల అరు లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే చిత్తూరు జిల్లాను కలుపుతూ చేపడుతున్నారని చెప్పారు. చిత్తూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.11 కోట్లు, అమృత్ కింద చిత్తూరు నగర అభివృద్ధికి రూ.250 కోట్లు కేంద్రం మంజూరు చేసిం దన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా కోట్ల రూపాయలు నిధులు కేటాయించిన విషయాన్ని బీజేపీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. తర్వాత పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకటేశ్వర చౌదరి, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, చిలకం ఈశ్వర ప్రసాద్, రామచంద్రుడు, జిల్లా ఇన్ చార్జి విశ్వనాథ్, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు నిషధరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రమేష్‌నాయుడు, తులసీనాథ్, రెడ్డిప్రసాద్, రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలపై సమీక్ష

రానున్న గోదావరి పుష్కరాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటి వినియోగం-టాయిలెట్స్ ఏర్పాటుపై మరోసారి ప్రొఫెషనల్ టీంతో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ పురందేశ్వరి, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్, కమిషనర్ కేతన్ గార్గ్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేసర్స్ రోసారి ప్రొఫెషనల్ వాటర్ లెస్ ఒడోరైస్ ప్రాజెక్ట్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా హేమంత్, సత్యనారాయణ వివరించారు. పురందేశ్వరి మాట్లాడుతూ ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆవాస్ కార్యక్రమం కింద విజన్-2047 దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ ఏర్పాటు చేసే క్రమంలో ప్రకృతి వనరులను సంరక్షించే దిశగా తక్కువ నీటి వినియోగం వాసనలేని టాయిలెట్స్ ఏర్పాటు చేసే ప్రాజెక్ట్ ఆలోచన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టనున్నట్టు పేర్కొన్నారు ఇందుకోసం కంపెనీ ప్రతినిధులతో ప్రాజెక్ట్స్ సమగ్రంగా చర్చించినట్టు తెలిపారు. ప్రకృతి వనరుల సంరక్షణ వాసనలేని నీరులేని మూత్ర విసర్జన్ పరికరం పరిశుభ్రతను పెంచడమే కాకుండా నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు స్థిరమైన పారిశుధ్య నిర్వహణసామర్థ్యం పెంచడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన అంశమని కమిషనర్ వివరించారు.

## ఘనంగా హోలీ ఉత్సవం

హోలీ అంటే ప్రాంతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శ్రీరామ నవమికి ముందొచ్చే వసంత పంచమిని వేడుకగా జరుపుకుంటామని ఆమె తెలిపారు. బీజేపీ రాజ్య సభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు నివాసంలో హోలీ మిలన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో కలిసి పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని హోలీ ఇనుమడింప చేస్తుం దన్నారు. హోలీ వేడుకల్లో సహుబాతృత్వ



సందేశంలో ముందుకెళ్లినప్పుడే శ్రేష్ట భారత్ కల సాకారమవుతుందన్నారు. ప్రధాని మోడీ సైతం తరుచూ ఇదే చెప ఎతుంటారని ఆమె పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఎన్.ఈశ్వర రావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో తొలి హెూలీ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. హెూలీ ఇతర ప్రాంతాలకు చెందిన పండుగ అనుకోవద్దని మాజీ ఎంపీ జీవీఎల్ అన్నారు. కుల, మతాలు, తరతమ బేధాలతో పాటు ఖర్చు లేకుండా చేసుకునే ఏకైక పండుగ హెూలీ అన్నా రు. ఇది హిందువుల పండుగే అయినప్పటికీ అన్ని మతాల వారు జరుపు కుంటారని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో రానున్న నాలుగేళ్లలో ఏపీ విశేషమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రామ్, ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, మువ్వల వెంకట సుబ్బయ్య, మాదాల రమేష్, పీయూష్ దేశాయ్ తదిత రులు పాల్గొన్నారు.

## పసల కృష్ణభారతిమరణం పట్ల ఎంపీ పురందేశ్వరి సంతాపం

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన గాంధేయ వాది పసల కృష్ణభారతి (92) మరణం పట్ల రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబా టి పురందేశ్వరి తీవ్ర సంతాపం తెలిపారు. హైదరాబాద్ స్నేహపురి కాలనీ లోని స్వగృహంలో ఆమె మరణించారన్న విషయం తెలుసుకుని ఎంపీ పురందేశ్వరి స్పందిస్తూ ఒక సంతాప ప్రకటన విడుదల చేసారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి– అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె అయిన కృష్ణభారతి తుదివరకు గాంధీజీ ప్రవచించిన విలువలతో జీవించారని ఆమె కొనియా డారు. పలు విద్యాసంస్థలకు ఆర్థికంగా చేయూత అందించారని, ముఖ్యం గా దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారని పేర్కొన్నారు. గోశాలలకు భూరి విరాళాలు సమకూర్చారని ఆమె పేర్కొన్నారు. 2022 జులైలో భీమవరంలో





జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ సందర్భంగా కృష్ణ భారతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సత్కరించి, ఆమెకు పాదాభివంద నం చేసి ఆశీస్సులు తీసుకున్నారని ఎంపీ పురందేశ్వరి గుర్తుచేసుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన తీవ్ర ఆంక్షలను ధిక్కరించి భీమవరం సబ్ కలెక్ట ర్ కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఘటనలో కృష్ణమూర్తి దంపతులకు 1932 జూన్‌లో కఠిన కారాగారవాసం విధించారని, జైలులో ఉన్న సమ యంలోనే అంజలక్ష్మికి కృష్ణ భారతి జన్మించారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. కారాగారంలో జన్మించిన శ్రీకృష్ణుణ్ణి, స్వతంత్ర భారతి ఆకాం క్షను గుర్తు చేస్తూ, కృష్ణ భారతి అని పేరుపెట్టారని, అన్నప్రాశన కూడా తోటి ఖైదీల సమక్షంలో జైల్లోనే జరిగిందని, ఆవిధంగా కృష్ణభారతి తొలి 10 నెలల బాల్యం కారాగారంలోనే గడిపారని ఎంపీ పేర్కొన్నారు. జీవితాంతం కృష్ణభారతి గాంధేయ విలువలతో జీవించారని, వివాహం కూడా చేసుకోకుండా సమాజ సేవలో గడిపారని ఎంపీ పురందేశ్వరి కొనియాడారు. ఆమెకు సద్గతులు కలగాలని దేవుని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## బాధితులకు పరామర్శ

మహా శివరాత్రి రోజున తాడిపూడి వద్ద గోదావరిలో స్నానానికి దిగి ఊబి లో చిక్కు కుని మృతి చెందిన ఐదుగురు యువకుల కుటుంబాలకు అండ గా ఉంటామని రాజమహేంద్ర వరం ఎంపీ పురందేశ్వరి అన్నారు. ఆయా కుటుంబాలను ఎమ్మెల్యే ముప్పిడి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్రలతో కలిసి ఆమె పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళి అర్పించి రూ.2.50 లక్షల సాయం అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ దుర్ఘటన జరిగిన వెంటనే బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు అధికారులు, నాయకులతో చర్చించామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందించారన్నారు. కుటుంబాన్ని పోషించాల్సిన పిల్లలు మృతిచెందడం భరించలేని శోకమన్నారు.

# మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



## అసెంబ్లీలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగం

గత వైకాపాప్రభుత్వం 'నాడు-నేడు' పేరిట ఆర్భాటం చేసిందే గానీ, కనీసం పీహెచ్సీలు కూడా పూర్తి చేయలేకపోయింది. ఆపనుల్లో సైతం నాణ్యత లేదు. గత ప్రభుత్వం రు.670 కోట్ల అంచనా వ్యయంతో 1972 పిహెచ్సీల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ బిల్లుల చెల్లింపు సమస్యతో కాంట్రాక్టర్లు కేవలం రు.426 కోట్ల మేర పనులు మాత్రమే పూర్తి చేశారు. అందులో కూడా కేవలం రు.250 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయి. మిగిలిన బిల్లుల బకాయిలను గత ప్రభుత్వం కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా అప్పగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చాక పీహెచ్సీల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రు.276 కోట్లు విడుదల చేసింది. 88 పీహెచ్సీలు కొత్తగా నిర్మించేందుకు 2021 2022, 2023 లో వరుసగా మూడుసార్లు జీవోలిచ్చారు. చివరికి ఒక్కటే కట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటికి రూ.204 కోట్లు మంజూరు చేశారు. గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంప చోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలల్లో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించనున్నాం. .

### వైద్య కళాశాలల నిర్మాణం పూర్తిచేస్తాం

వైద్య కళాశాలలను పీపీపీ గత ప్రభుత్వ నిర్వాకంతోనే అసంపూర్తి వైద్య కళాశాలలను పీపీపీ (పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్షిప్) విధానంలో అభివృద్ధి చేయాల్సి వస్తోంది. నిర్మాణాలు పూర్తయిన 5 వైద్య కళాశాలల్లో గత ప్రభుత్వమే సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తీసుకొచ్చింది. పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేసింది. గత ప్రభుత్వం కొత్తగా 17 వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.8,548 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించింది. నాలుగేళ్లలో రూ. 2,225 కోట్ల విలువైన పనులు చేస్తే.. కేవలం రూ. 1,400 కోట్ల బిల్లులే చెల్లించింది. ఇప్పుడు 85 % నిధులు వెచ్చించాలి. గత ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ విధానం తెచ్చి.. కన్వీనర్ కోటాలో విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇవ్వకుండా చేసింది. 50% ఉండే కన్వీనర్ కోటాలో ఒక్కో సీటుకు రూ. 4 లక్షలు, మేనేజ్ మెంట్ కోటా సీటుకు రూ. 13 లక్షలు, ఎన్ఆర్ఎస్ఐ కోటా సీటుకు రూ. 25 లక్షల ఫీజు వసూలు చేసేలా నిబంధన తెచ్చింది. వైకాపా ప్రభుత్వమే తెచ్చిన ఈ నిబంధనను రద్దు చేయాలని అడిగే హక్కు వారి కెక్కడిది? అసంపూర్తిగా ఉన్న కళాశాలలను పూర్తి చేసేందుకు పీపీపీ విధానాన్ని మేం ఎంచుకోడానికి అదే కారణమైంది. ఈ విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వయబులిటి గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) అందిస్తాయి. ఆ కళాశాలలపై యాజమాన్య హక్కులు ప్రభుత్వానికే ఉంటాయి. వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తామంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదు.

### ఆరోగ్యశాఖపై వైకాపా ప్రభుత్వం చేసిన అప్పు రూ.6,500 కోట్లు

వైకాపా ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖపై రూ.6,500 కోట్ల అప్పు పెట్టి పోయింది. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను తుంగలో తొక్కి అరబిందో సంస్థకు అంబులెన్స్ సేవలను కేటాయించడమే కాకుండా.. సేవలు అందించకపోయినా ఇష్టారాజ్యంగా బిల్లులు చెల్లించారు. వైకాపా పాలనలో ఐదేళ్లూ బకాయిలు లేకుండా బిల్లులు చెల్లించింది అరబిందో సంస్థకే.. ఎందుకంటే






ఇంట్లో వాళ్లు కదా ! ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగింపుపై చూపిన శ్రద్ధ భవన నిర్మాణంపై పెట్టలేదు. దాని కోసం సమకూర్చిన రూ. 400 కోట్లు. దారిమళ్లించారు.

### అంబులెన్స్ సేవలు మెరుగుపరిచాం

కూటమి అధికారంలోకి వచ్చాక 85 అంబులెన్స్లను ఆడిట్ చేయిస్తే.. వాటిలో 60% నుంచి 70% వాటిలో మందులు, సర్జికల్స్ లేవు. పట్టణ ప్రాంతాల్లో కాల్ వచ్చిన 15 నిమిషాల్లో అంబులెన్స్ చేరుకోవాల్సి ఉంటే.. సగటున 30 నిమిషాల పైనే పట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అంబులెన్స్ సేవలను మెరుగుపరిచాం. కాలవ్యవధి తీరిన 300 అంబులెన్స్ పనికిరానివి తొలగించాం. కొత్తగా 190 అంబులెన్సులు, 53 మహాప్రస్థానం వాహనా లను మంజూరుచేశాం. కుప్పంలో ఒకరు తాడు తెగి కిందపడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయని ఫోన్ వచ్చిన 8 నిమిషాల్లోనే అంబులెన్స్ అక్కడికి చేరి, మరో 6 నిమిషాల్లో ఆసుపత్రికి తీసుకెళ్లింది. గుండెపోటు వచ్చిన వారికి రూ.45 వేల విలువైన ఇంజక్షన్ ఉచితంగా అందిస్తున్నాం. 2289 మందికి ఇంజక్షన్లు ఇవ్వగా.. 2,140 మంది ప్రాణాలు కాపాడాం. రాయలసీమలో 30 వేల మందికి కళ్లద్దాలిచ్చాం.

### అమరావతిలో జాతీయ యోగా, ప్రకృతి పరిశోధన సంస్థ

అమరావతిలో ప్రతిష్టాత్మకమైన జాతీయ యోగా, ప్రకృతి పరిశోధన సంస్థను ఏర్పాటుచేయబోతున్నాం. 2018లో గన్నవరం వద్ద కొండపావులూరులో ఈసంస్థను ఏర్పాటు చేసేందుకు వైకాపా ప్రభుత్వం 25 ఎకరాలు కేటాయించింది. ఆ తరువాత దీనిని జగనన్న కాలనీలకు కేటాయించారు. ఈ విషయం తెలియడంతో కేంద్ర అధికారులు నిర్ఘాంతపోయారు. కూటమి ప్రభుత్వం చొరవచూపి గుంటూరు శివారులో ఈ సంస్థ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించింది. 'ఆయుష్ శాఖలో 50% ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. గత వైకాపా పాలనలో ఆయుష్ శాఖ పూర్తిగా నిర్వీర్యమైంది. వైద్యులు, ఇతర సిబ్బంది లేనందున 20 ఆయుర్వేద, 19 హోమియో డిస్పెన్సరీలు పనిచేయడం లేదు. ఆయుష్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కూడా చర్యలు తీసుకుంటున్నాం.

### రాష్ట్రంలో స్పెషలిస్టు వైద్యుల కొరత

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని సూపర్ స్పెషా లిటీ విభాగాలలో మొ త్తం 369 అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరం వుండగా ప్రస్తుతం 153 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఇంకా 216 ఖాళీలు అనగా 59 శాతం మేర ఖాళీలున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చాక 43 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించాం. ఖాళీలను వేగంగా భర్తీ చేసేం దుకు వీలుగా ఈనెల 26న వాక్ ఇన్ ఇంటర్వ్యూను చేపడుతున్నాం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం 4 శాతమే స్పెషలిస్టు డాక్టర్ల కొరత ఉందని అసత్యాలు చెప్పారు.



### అది 'కల్తీ' ప్రభుత్వం

రాష్ట్రంలో ఆహార పదార్థాల కల్తీదారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. గత ప్రభుత్వ చర్యలే కల్తీకి కారణం. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ చట్టాల మేరకు రాష్ట్రంలో ఆహార కల్తీని నిరోధించటానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆహార వస్తువుల అమ్మకం, నిల్వ, పంపిణీ దిగుమతుల వంటివాటి నియంత్రణ, పర్యవేక్షణకు సంబంధించి 2006 నాటి ఆహార భద్రత, ప్రమాణాల చట్ట నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ చట్టం రాష్ట్రంలో ఆహారభద్రతా అధికారుల ఆధ్వర్యంలో అమలవుతోంది. ఆహార భద్రతకు నియమించిన అధికారులు తినుబండారాలను, వారి సంబంధిత అధికార పరిధిలో వున్న తయారీదారులు, హోల్ సేలర్లు, రిటైలర్ల వంటి వారిని క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నారు. కల్తీ ఆహారపదార్థాలు తయారీదారులపై జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించాలని చట్టం నిర్దేశిస్తోంది.

# రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా



సామాన్య కార్యకర్తను ఎంపీగా కేంద్ర మంత్రిగా చేయటంద్వారా రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా ప్రారంభమైందని, తనతోపాటు జిల్లాలోని ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర మంత్రే అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీభూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరిజిల్లా ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ఐనంపైడి శ్రీదేవి అధ్యక్షతన భీమవరం లోని ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, సీనియర్ నాయకులు టీవీఎస్ వర్మ, నార్ని తాతాజీ, అల్లూరి సాయి దుర్గరాజు, కాగిత సురేంద్ర, ఈతకోట తాతాజీ, కలిదిండి వినోద్ వర్మ, పద్మావతి, పెద్దసంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ తన విజయానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తూ పార్టీ జెండాను భుజాలపై మోసిన కార్యకర్తల కోసం, నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని అన్నారు. సేవచేయాలి అంటే ప్రజాస్వామ్యంలో పదవి అతి ముఖ్యమని, రాజకీయాల్లో లక్ష్యం లేకుండా పని చేయడం అనవసరం అన్నారు. భారతీయ జనతా పార్టీలో పైరవీలకు విలువ లేదని, కులం, డబ్బు ప్రతిపాదన రాజకీయాలు బిజెపిలో సాధ్యం కాదన్నారు. అంతకుముందు బిజెపి నాయకులు మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్‌తో పాటు రాష్ట్ర అభివృద్ధికి శ్రీనివాస్ వర్మ చేస్తున్న కృషిని కొనియాడారు. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి 13 వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ తీసుకురావడంలో శ్రీనివాసవర్మ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. నర్సాపురం పార్లమెంట్ అభివృద్ధికి దీర్ఘకాలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రెండున్నర దశాబ్దాలుగా ముందుకు సాగని ఆకివీడు- దిగమర్రు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు 2,400 కోట్ల రూపాయలు మంజూరు చేయించి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. పిప్పర నుండి లోసరి వరకు రోడ్డు నిర్మాణానికి సిఆర్ఐఎఫ్ నిధులు నుండి 100 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం, నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక డయాలసిస్ యూనిట్ సెంటర్ ఏర్పాటు, ఆరోగ్య కేంద్రా ల్లో మెరుగైన సౌకర్యాలు కల్పనకు సిఎస్ఆర్ నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంజూ రు, భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి 24 కోట్ల రూ-పాయలు మంజూరు వంటి ఎన్నో సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రిగా శ్రీనివాస్ వర్మ సమర్థవంతంగా పనిచేస్తున్నారని. కచ్చితంగా నరసాపురం పార్లమెంట్ అభివృద్ధికి రోల్ మోడల్ గా శ్రీనివాస్ వర్మ నిలుస్తారని పేర్కొన్నారు. బిజెపి నాయకులు పలువురు పేర్కొన్నారు.



# రాష్ట్రంలో 5 చోట్లు క్రిటికల్ కేర్ యూనిట్లు



పీఎం ఆష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో తాజాగా మంజూరు చేసిన రూ.118. 75 కోట్లతో ఐదు చోట్ల క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. భీమవరం ఏరియా ఆసుపత్రికి పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్కు రూ.23.75 కోట్ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భీమవరం ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు చేయటం వల్ల జిల్లా వాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. భీమవరంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ విభాగం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ను ఢిల్లీలో కలిసి తాను గత డిసెంబర్ పదో తేదీన విజ్ఞప్తి చేశానని, అడిగిన వెంటనే స్పందించి భీమవరంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు సహకారం అందించిన మంత్రి సత్యకుమార్కు కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ నెలలో శంకుస్థాప న చేసి పనులు ప్రారంభించి త్వరగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తాడేపల్లిగూడెం, భీమవరంటౌన్, నర్సాపురం రైల్వేస్టేషన్లలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్కు రూ.32. 37 కోట్లతో అమృత్ భారత్ పథకంలో పనులు జరుగుతు న్నాయన్నారు. ఎన్ హెచ్ 165 బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు నేషనల్ హైవే అధికారులతో ఢిల్లీలో సమావేశం నిర్వహించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాల ప్రకారం పీఎం గతిశక్తి అధికారులకు నివేదికను సమర్పించామన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సిఎస్ఆర్ నిధులను రూ.8.5 కోట్లు నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకువచ్చామని, మరో రూ.15 కోట్లు రానున్నాయని శ్రీనివాస వర్మ తెలిపారు. చెన్నై నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నర్సాపురం వరకు నడపాలని కేంద్ర రైల్వే మంత్రితోపాటు ఉన్నతాధికా రులను కలిసి విజ్ఞప్తి చేశానన్నారు. నాగర్ సోల్ ఎక్స్ప్రెస్ వీరవాసరంలో హాల్ట్ కోసం, తాడేపల్లి గూడెం రైల్వే స్టేషన్లో హైదరాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే వందే భారత్ రైలు హాల్ట్కోసం కూడా





# జమిలి గొప్ప ఎన్నికల సంస్కరణ




జమిలి ఎన్నికలు అన్ని విధాలుగా అందరికీ మేలన్న విషయం గ్రహించాలని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి శ్రీ షెహజాద్ పూనావాలా హితవు పలికారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని షెహజాద్ పూనావాలా ప్రసంగించారు. విజయవాడ నక్షత్ర హెూటల్లో జరిగిన సమావేశంలో పూనావాలా మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి దేశానికి ఒకే ఎన్నిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రాజకీయపార్టీలకు కూడా ఈ విధానం ఎంతో మేలని అన్నారు. పలుమార్లు జరిగే ఎన్నికల వ్యయంతో అనవసర వృధాకు కళ్ళెం వేసి ఆ నిధులను ప్రగతికి ఉపయోగించవచ్చన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక కొత్త కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మూడు పర్యాయాలు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు. స్వీడన్‌తో సహా పలు దేశాల్లో ఒకేసారి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. 1983లో ఎన్నికల కమిషన్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనలు తీసుకొచ్చిన విషయాన్ని ఆయన వివరించారు. ఆ తర్వాత సుమారు ఆరు నివేదికలు జాతీయ స్థాయిలో ఒకే సారి ఎన్నికలను నిర్వహించాలని ప్రతిపాదనలు వస్తే ఎందుకు ఎవరూ విభేదించ లేదని ఆయన ప్రశ్నించారు.

### అన్ని పార్టీలు ముందుకు రావాలి

దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఈ విషయంలో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. తమిళనాడు ప్రభుత్వం హిందీ భాష వివాదం విషయంలో సోషల్ మీడియా సభ్యులు ప్రశ్నలకు సమాధానంగా షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ స్టాలిన్ కేవలం రాజకీయపరమైన విమర్శలు చేస్తున్నారు. స్టాలిన్ పేరు రష్యా స్థానికతను సూచిస్తుందని తమిళ సై, అన్నామలై పేర్లు తమిళనాడు స్థానికతను సూచిస్తుందని చెబుతూ కాంగ్రెస్‌కు అంటకాగుతున్న డిఎంకె కేవలం హిందీ విషయాన్ని రాజకీయం చేస్తుందన్నారు. 2011లో హిందీభాష పైన వేసిన కమిటీని కరుణానిధి సమర్థించారని, స్టాలిన్ మాత్రం అభ్యంతరం







ఎలా చెబుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నప్పుడు డిఎంకె చెవులు మూసుకుని ఇప్పుడు అరిస్తే లాభం ఏంటని ప్రశ్నించారు.


## రూపీ సింబల్

2010లో రూపీ సింబల్ తమిళనాడుకు చెందిన వ్యక్తి రూపొందించిన విషయం స్టాలిన్ మరిచారు అంటూ విమర్శలు వర్షం కురిపించారు. అతిథులను బిజెపి సోషల్‌మీడియా సభ్యులు సంజయ్ ఆహ్వానించారు.



సభకు సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ అదు సుమిల్లి కేశవ్‌కాంత్ అధ్యక్షత వహించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ వేటుకూరి సూర్య నారాయణ రాజు, కో కన్వీనర్ నాగోతు రమేష్ నాయుడు, రాజకీయ విశ్లేషకులు దుగ్గరాజు శ్రీ నివాస్, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, బిజెపి అధికార ప్రతినిధి యామినీశర్మ, సోషల్ మీడియా కో కన్వీనర్‌లు సతీష్ కొత్త, అభిలాష్ గుండెపల్లి, భరత్ కేంజోల్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు హాజరయ్యారు.

# సర్కారీ సహకార్ ట్యాక్సీ




ఓలా, ఊబెర్ వంటి అగ్రిగేటర్ల కమీషన్లు, చార్జీల బాదుడుతో విసిగిపోతున్న ప్రయాణికులకు, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కేంద్ర ఉపశమనం కలిగించేలా.. 'సహకార్' ట్యాక్సీ సర్వీస్‌ను కేంద్రం త్వరలో అందుబాటులోకి తేనుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో దీని గురించి ప్రకటించారు. ఈ విధానంలో భాగంగా స్థానిక సహకార సంఘాలే అగ్రిగేటర్ల పాత్ర పోషిస్తాయి. బైకులు, ఆటోలు, క్యాబ్‌లు ఉన్నవారు సహకార సంఘాల వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రధాని మోడీ ఎప్పుడూ పేర్కొనే 'సహకార్ సే సమృద్ధి (సహకారంతోనే సౌభాగ్యం)' విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్టు అమిత్ షా వెల్లడించారు. ఈ కాన్సెప్ట్‌ను అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర సహకార శాఖ గడిచిన మూడున్నరేళ్లుగా నిర్విరామంగా కృషిచేస్తోందని షా తెలిపారు. 'సహకార్ ట్యాక్సీ' అందుబాటులోకి వస్తే.. డ్రైవర్లు తమకొచ్చే లాభాలను పెద్ద పెద్ద అగ్రిగేటర్ సంస్థలతో పంచుకోవాల్సిన పనిలేదని.. అవి పూర్తిగా డ్రైవర్లకే చెందుతాయని, దీంతో వారికి మరింత ఆర్థికభద్రత, స్వాతంత్ర్యం లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బైక్, ఆటో, ట్యాక్సీ సేవలందిస్తున్న ప్రముఖ అగ్రిగేటర్ కంపెనీలు.. ఓలా, ఉబెర్ వంటి వి కమీషన్ మోడల్‌లో పనిచేస్తాయి. ఉదాహరణకు ఒక క్యాబ్ డ్రైవర్ ఓలా, ఉబెర్‌లో తన ట్యాక్సీని రిజిస్టర్ చేసుకుంటే, ఆ యాప్‌ల ద్వారా అతడికి వచ్చే ప్రతి రైడ్‌పై దాదాపు 20–30 శాతాన్ని కమీషన్ కింద ఆయా అగ్రిగేటర్ యాప్‌లు తీసేసుకుంటాయి. దీన్ని ఆటో, క్యాబ్ డ్రైవర్లు చాలాకాలంగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక.. బెంగళూరులో ఆటో యూనియన్ ఒకటి 'జస్పే' అనే సంస్థను కలిసి తమకు కావాల్సిన విధంగా ఒక యాప్‌ను తయారు చేయించుకుంది. అదే 'నమ్మ యాత్రి' యాప్.



## కమిషన్ చెల్లించక్కర్లేదు

అందులో రిజిస్టర్ చేసుకునే డ్రైవర్లు ప్రతి రైడ్‌కూ కమిషన్ చెల్లించక్కర్లేదు. రోజుకు రూ.25 చెల్లిస్తే చాలు. అన్‌లిమిటెడ్ రైడ్స్ చేసుకోవచ్చు. తీరా రూ.25 చెల్లించాక ఆరోజు ఒక్క రైడ్ కూడా రాకపోతే.. ఆ రూ.25 తిరిగిచ్చేస్తారు. అలా కాకుండా.. ఒక్కో రైడ్‌కూ రూ.3.5 చొప్పున రోజుకు 10 రైడ్స్‌కు రూ.35 చెల్లించవచ్చు. ఆరోజు 10 రైడ్స్ పూర్తయ్యాక వచ్చే మిగతా రైడ్స్‌కు ఏమీ చెల్లించక్కర్లేదు. అదే క్యాబ్ డ్రైవర్లయితే రోజుకు రూ.45, రైడ్‌కు రూ.9 చొప్పున 10 రైడ్స్‌కు రూ.90 దాకా చెల్లించాలి. అలాగే.. పశ్చిమ బెంగాల్‌లో మమత సర్కార్ కూడా 'యాత్రీ సాథీ' పేరుతో ఒకయాప్‌ను అభివృద్ధి చేసింది. దాంట్లో నమోదు చేసుకునే డ్రైవర్లు ఎలాంటి కమీషన్లూ చెల్లించక్కర్లేదు. సాఫ్ట్‌వేర్ సేవలు అందించినందుకుగానీ.. రోజులో మొదటి పది రైడ్‌లకు ప్రతి రైడ్‌కూ రూ.10 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అంటే 10 రైడ్స్‌కు రూ.100. ఆ తర్వాత ఎన్ని బుకింగ్‌లు వచ్చినా ఒక్క రూపాయి కూడా చెల్లించక్కర్లేదు. రోజులో ఒక్క రైడ్ కూడా రాకపోతే ఏమీ చెల్లించక్కర్లేదు. సహకార్ ట్యాక్సీ కూడా వీటి తరహాలోనే పనిచేయనుంది.

## ప్రయాణికులకూ మేలు..

ప్రభుత్వమే నిర్వహించే సహకార్ ట్యాక్సీ అందుబాటులోకి వస్తే.. ప్రయాణికులకు కూడా మేలు జరుగుతుందని.. వానపడినా, ట్రాఫిక్ రద్దీ పెరిగినా, పీక్ అవర్స్ పేరిట.. ఇలా రకరకాలుగా బాదుతున్న క్యాబ్ అగ్రిగేటర్ కంపెనీల దూకుడుకు అడ్డుకట్ట పడుతుందని సామాన్యపౌరులు అభిప్రాయపడుతున్నారు. పైగా, పోటీ పెరిగి చార్జీలు తగ్గుతాయని పేర్కొంటున్నారు. ఉదాహరణకు.. 'నమ్మయాత్రి' యాప్ ప్రభావంతో ఇప్పటికే ప్రముఖ అగ్రిగేటర్ కంపెనీలు ఆటో డ్రైవర్లకు కమీషన్ విధానాన్ని తీసేసి సబ్‌స్క్రిప్షన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చాయి. అందులో భాగంగా ఆటో డ్రైవర్లు రోజుకు రూ.49 చెల్లిస్తేచాలు. ప్రతి రైడ్‌లో వచ్చే లాభాల్లో కమీషన్ కింద 20–30 శాతాన్ని అగ్రిగేటర్లకు చెల్లించాల్సిన పని లేదు. ఇవే కాదు.. ఖరీదైన ఫోన్లు వాడేవారికి ఎక్కువ చార్జీలు.. ఫోన్‌లో బ్యాటరీ తక్కువగా ఉన్నా కూడా అధిక చార్జీలు చూపించేలా అగ్రిగేటర్లు చేస్తున్న గిమ్మిక్కులకు కూడా సహకార్ ట్యాక్సీ చెక్ పెడుతుందని అభిప్రాయపడుతున్నారు. కాగా.. సహకార్ ట్యాక్సీ సర్వీసుతోపాటు, త్వరలో సహకార రంగంలో ఉన్నవారికి ఆర్థిక రక్షణ కల్పించేలా సహకార్ బీమా కంపెనీని ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉన్నట్టు అమిత్ షా సభలో వెల్లడించారు.

# వలసలు, విదేశీయులు 2025 బిల్లుకు లోక్‌సభ ఆమోదం

భారతదేశం ధర్మసత్రం కాదని, దేశ భద్రతకు ముప్పు తలపెట్టే వారిని భారత్‌లో అడుగుపెట్ట నివ్వమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. వ్యాపారం, విద్య, వైద్యం కోసం వచ్చే వారిని, పర్యాటకులను, పెట్టుబ డులు పెట్టి దేశ ఆర్థిక ప్రగతికి సహకరించే వారిని భారతదేశంలోకి స్వాగతిస్తామని ప్రక టించారు. వలసలు, విదేశీయులు (ఇమ్మిగ్రే షన్స్ అండ్ ఫారినర్స్) 2025 బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. బిల్లులోని పలు అం శాలు ఇమ్మిగ్రేషన్ అధికారులకు అపరిమిత అధికారాన్ని ఇస్తున్నాయని, ఆయా అంశాలపై జేపీసీ(జాయింట్ పార్లమెంటరీ కమిటీ)తో అధ్యయనం చేయించాలని విపక్ష సభ్యులు చేసిన డిమాండ్లు ఫలించకపోగా.. మూజు వాణీ పద్ధతిలో బిల్లు ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మూడు గంటలకు పైగా సాగిన చర్చలో.. వలసలు, విదేశీయులు బిల్లు ఆవ శ్యకతను వివరిస్తూ అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలు, విదేశీయుల 2025 బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారత్‌ను అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా నిలబెడుతుందని తెలిపారు. భారత్ – బంగ్లా సరిహద్దులో జరుగుతున్న చొరబాట్ల పై పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### షాపై హక్కుల నోటీసు తిరస్కరణ

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తిరస్క రించారు. మంత్రి ఎలాంటి హక్కులనూ అతిక్రమించలేదని చెప్పారు.



# రాజకీయ పార్టీలతో ఎలక్షన్ కమీషన్ సమావేశం



కాంగ్రెస్‌కు హస్తం గుర్తు, వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఫ్యాన్ గుర్తులను రద్దు చేసి వేరే గుర్తు లను ఆయా పార్టీలకు కేటాయించాలని బిజెపి నేత పాకా వెంకట సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమీషన్ ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీల సమావేశంలో భాజపా తరపున నేతలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర బిజెపి డిసిప్లినరీ కమిటీ చైర్మన్ పాకా సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాకా సత్యనారాయణ మాట్లాడుతూ కాషాయం రంగు చొక్కా వేస్తే ఆ రంగు బిజెపిదే నంటూ అభ్యంతరం చెబుతున్న సందర్భంలో ప్రతి మని షికి చెయ్యి ఉంటుంది దీని ప్రభావం ఉండదా, పోలింగ్ బూత్‌లలో ఫ్యాన్ ఉంటోంది దీని ప్రభావం ఉండదా అంటూ పాకా ప్రశ్నించారు ? ఐదు ప్రధాన అంశాలను ఎలక్షన్ కమీషన్ ముందుంచారు. ఎపిక్ కార్డులను బ్లర్ చేసి మోసాలకు పాల్పడున్నారని చెప్పారు. తిరుపతి బై ఎలక్షన్లలో ఎపిక్ కార్డుల మోసాలు భారీ సంఖ్యలో గుర్తించామన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద సదుపాయాలు, సౌకర్యాలు పెంచాలి. ఎన్ని కల్లో వివాదాలు పరిష్కారానికి కోర్టులను ఆశ్ర యించడానికంటే ముందే ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకోవాలి. ఎన్నిక జరిగిన వివిపాట్‌లు 50 శాతం నుంచీ 20 శాతం వరకూ పరిశీ లించి తుది నిర్ణయం చెప్పాలి.. ఇది రెండు నెలల వ్యవధిలో జరగాలి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎంఎల్సీల విషయంలో టీచర్ల ఓట్లను టీచర్ల ఎంఎల్సీకి మాత్రమే పరిమితం చేయాలి. టీచర్ల కు గ్రాడ్యుయేట్లలో ఇవ్వడంతో గ్రాడ్యుయేట్ ఓట్లను ప్రభావితం చేస్తున్నారు. వృద్ధులు, వికలాంగులకు వేసవి కారణంగా ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు పెంచాలి.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తిసాయం - నిర్మలా సీతారామన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతోపాటు, మిగిలిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు ఎటు వంటి లోటు లేకుండా అవసరమైన నిధులు కేంద్రం నుంచి కేటాయిస్తున్నామని, అదే విధం గా రాష్ట్రాభివృద్ధికి గతంలో మాదిరిగానే పూర్తి సహాయ, సహకారాలను అందిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పునరుద్ఘాటిం చారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్పై విశాఖలో నోవాటెల్ హోటల్లో ఆర్థికవేత్తలు, మేధావులు, వ్యాపార వేత్తలు, చార్టెడ్ అకౌంటెం ట్స్, లాయర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగానే వారి నుంచి సూచన లు, సలహాలు తీసుకొని మళ్లీ పార్లమెంట్ ప్రారం భమైన తర్వాత ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరిగే సమయంలో అన్ని అంశాలను పొందు పర్చి ఆమోదం తెలుపుతా మన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. విభజన సమయంలో పోలవరం పూర్తిచేస్తామని ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తమపైనే ఉంద న్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు తాము కృషి చేస్తున్నామని,




దీనిలో భాగంగానే ఇప్పటికే 11వేలకోట్ల నిధులు ఆర్థిక ప్యాకేజీ రూపంలో అందించామన్నారు. త్వరలోనే ప్లాంట్ అభివృద్ధితో పాటు, పెండింగ్ సమస్యలను పరి ష్కరించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఏపీలో ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధితో పాటు, అమరావతి రాజ ధాని నిర్మాణ విషయంలో కూడా ఏడీబీ నుంచి రుణాలు అందిస్తున్నామని, త్వరలోనే ఆయా నిధులు కేటాయింపు జరుగుతుందన్నారు. అమె రికాలో సుంకాల పెంపుతో మన దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని, దీనిపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడి ప్రభుత్వంతో భారత్ ఎగుమతుల విష యాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు జరుపుతు న్నారన్నారు. అదే విధంగా మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ పథకాలతో భారత్కు దిగుమతి చేసుకునే అన్ని రకాల ఉత్పత్తులను మన దేశం లోనే ఉత్పత్తి చేసే విధంగా ప్రధాని మోడీ ప్రత్యే క దృష్టి సారించారన్నారు. ఇతర దేశాల మాది రిగానే భారత్ కూడా అభివృద్ధి చెందాలంటే మరింత ఆదాయ వనరులు పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామన్య, మధ్య తరగతి ప్రజలతో పాటు, ఉద్యోగులకు ప్రతి ఏటా రూ. 12లక్షల రూపాయల పన్ను మిన హాయింపు అంశాన్ని ప్రకటించామని, ఈ ఏడాది ఏప్రిల్1 నుంచి అమల్లోకి వస్తుందని, దీంతో చాలా మంది ఉద్యోగ, ఇతర వ్యాపార వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు. అయితే దేశ వ్యాప్తంగా లికోట్ల మంది పన్ను చెల్లింపు దారులు ఉంటే వారిలో కేవలం 3కోట్ల మంది మాత్రమే విధిగా పన్ను చెల్లింపులు చేస్తున్నారని ఆమె తెలిపారు. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో నెలకు లక్ష రూపాయలు జీతం వచ్చే ఉద్యోగి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. మనం ఉపయోగించుకుంటున్న వాటికే మాత్రమే పన్ను చెల్లిస్తున్నామని, ప్రజలం తా సకాలంలో పన్నులు చెల్లిస్తేనే అన్ని రకాల సదుపాయాలు, అభివృద్ధి సాధ్యపడుతుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఏటా కేంద్రం బడ్జె ట్ ప్రవేశపెట్టిన తర్వాత దానిని ఆమోదించేందు కు కొంత సమయం ఉంటుంది. ఈ సమయం లోనే ఆయా బడ్జెట్ విషయంలో అన్ని వర్గాల ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సూచ నలను పరిగణనలోకి తీసుకుని సవరణలు చేసిన తర్వాతనే బడ్జెట్ను ఆమోదిస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా పలుప్రధాన నగరాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అక్కడి వారితో చర్చించి పలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ ఆర్థిక శాఖ మంత్రి పంకజ్ చౌదరితో పాటు, పలు విభాగాలకు చెందిన కార్యదర్శులు, వ్యాపా రవేత్తలు పాల్గొన్నారు.

# పశ్చిమలో అభివృద్ధిపై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష



విజయవాడ పశ్చిమ అభివృద్ధిపై విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మంత్రులు పొంగూ నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్‌లతో తాడిగడపలోని తన కార్యాలయంలో రాత్రి సమీక్ష నిర్వహించారు. తన ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్టు మంత్రులకు తెలిపారు. పశ్చిమలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నిత్యం ఏర్పడే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం, నైజాంగేటు వద్ద అండర్‌పాస్, కేదారేశ్వరపేట నుంచి పాలప్రాజెక్టు వరకు ఫ్లైఓవర్, మీసాల రాజారావు వంతెన నుంచి రైల్వేస్టేషన్ వరకు బీఆర్టీఎస్ రోడ్డు విస్తరణ, షాదీఖానాల అభివృద్ధి, కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఏలూరు కాల్వ, బందరు కాల్వ గట్టుల సుందరీకరణ, తుఫాను వాటర్ డ్రైనేజీల నిర్మాణం, ఇల్లులేని పేదలకు టిడ్కో ఇళ్లు అందించేలా చర్యలు తీసు కోవాలని మంత్రి నారాయణను కోరగా సహకరిస్తానని మంత్రి మాటిచ్చారు. సుజనా చౌదరి మాట్లాడుతూ మునిసిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, ఎండోమెంటులో చేయగలిగిన అంశాలపై చర్చించామన్నారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, సుజనా చౌదరి, అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులకు టెక్నికల్ టీం కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, చేపట్టబోయే పనుల వివరాలను వివరించారు. మంత్రి ఆనం మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయంలోని ఇతర ఆలయాల అభివృద్ధికి నివేదిక సిద్ధం చేశామన్నారు. భవిష్యత్తులో భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మాస్టర్‌ప్లాన్లో పలు సూచనలు చేశామన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలను దృష్టిలో పెట్టుకొని ఐదు కోట్లపైన రాబడి వచ్చే ఆలయాలను అభివృద్ధి పరుస్తామన్నారు. రెండో ఘాట్ రోడ్డు, మల్టీలెవల్ పార్కింగ్, క్యూలైన్ల ఆధునికీకరణ, ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణం తదితర అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడు తూ.. రోగులకు వైద్యం అందించే విషయంలో సుజనా చేసే ప్రయత్నాలకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పశ్చిమలోని ఖాళీ ప్రభుత్వ స్థలాలను గుర్తించి క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు 12 యూహెచ్‌సీలకు మెడికల్ అధికారులను సుజనా ఫౌండేషన్ అంబులెన్సులకు అనుసంధానం చేయడంపై పరిశీలిస్తామన్నారు. దేవదా య శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ. ఎన్టీఆర్‌జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం పాల్గొన్నారు.

# రాజమండ్రిలో ఘనంగా మహిళా దినోత్సవం




మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు రాజమహేంద్రవరంలో ఘనంగా జరిగాయి. రాజమహేంద్రవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో వివిధ రంగాలకు చెందిన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోడీ వల్లే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు లభించాయన్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాల లంగి శ్రీదేవి, జిల్లా అధ్య క్షుడు పిక్కి నాగేంద్ర, జిల్లా మహిళా అధ్యక్షు రాలు మద్దిపాటి స్వర్ణర జని, బొమ్ముల దత్తు మాట్లాడారు. కార్యక్రమంలో వీరమల్లు గంగాభవానీ, ఫణి సుహాసిని, చర్ల మృదుల, ప ద్మా వతి రామానుజం, సీకే లక్ష్మి, మోహి ని, మీనాక్షి పాల్గొన్నారు. స్థానిక నటరాజ్ రైతు బజార్లో నలు గురు డ్వాక్రా షాపుల మహిళలకు, ఆకు కూరలు విక్రయిం చే ఒక మహిళకు ఎస్టేట్ ఆఫీసర్ కె.వెం కటేశ్వ-రరావు ఆధ్వర్యంలో సత్కరించారు. . మహిళల

# ఎమ్మెల్సీగా సోమువీర్రాజు ఎన్నిక

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోమువీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికవ్వడం ఇది రెండోసారి. గతంలో 2015 మే 25 నుంచి 2021 మే 24 వరకు ఆయన ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి ప్రస్తుతం జాతీయ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి గ్రామీణ ప్రాంతం కాతేరులో సోమువీర్రాజు 1957లో జన్మించారు. రాజమండ్రిలోనే విద్యాభ్యాసం పూర్తిచేశారు. భాజపాలో 1978లో చేరారు. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ 2020లో రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన సోమువీర్రాజును పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్, కేంద్ర సహాయ మంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యేలు, భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.



## మోడీకి కృతజ్ఞతలు

ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్సీ సోము వీర్రాజులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారి ఢిల్లీకొచ్చిన సోము వీర్రాజు కూటమి తరఫున ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి నాయకులు ప్రధాన మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.











# ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ప్రమాణస్వీకారం



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోమువీర్రాజు ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఆయనకు ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా సోమువీర్రాజు మీడియాతో ఇలా మాట్లాడారు. బీజేపీలో నా ప్రస్థానం ఒక కార్యకర్త నుంచి ప్రారంభమైంది. 1980లో ఈ పార్టీ పేరు పెట్టిన దగ్గర నుంచి పార్టీనే.. నా ఊపిరిగా అనుసంధానిస్తూ ముందుకు వెళ్తున్నాను. ఒక కార్యకర్తకి పార్టీ ఏవిధంగా స్పందిస్తుందనే ఆలోచనని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తించాలి. దేశాన్ని ముందుకి తీసుకెళ్లే సత్తా ఉన్న ఏకైక పార్టీ బీజేపీయే. త్రికరణ శుద్ధితో కూటమి ప్రభుత్వం తీసుకునే సంక్షేమ అభివృద్ధి నిర్ణయాలు ప్రజల్లోకి తీసుకెళతాం. స్టీల్‌ప్లాంట్ లాభాల్లోకి తీసుకొచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ ప్రతి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నారు. తనను ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన కేంద్ర పెద్దలకు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి సోము వీర్రాజు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే పార్థ సారథి, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, పూడి తిరుపతి రావు, రెడ్డి పావని, ఈతకోట తాతాజీ, వంశీ యాదవ్ పాల్గొన్నారు.




## 'జగన్ మరోసారి సీఎం కావడం అసాధ్యం'



వైకాపాను పూర్తిగా ఖాళీ చేయించడమే కూటమి లక్ష్యమని భాజపా నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. భవిషత్తులో ఆ పార్టీకి 20 శాతం ఓట్లుకూడా రావని, జగన్ మోహనరెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం అసాధ్యమన్నారు. విశాఖ భాజపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా ఉన్నపుడు అసెంబ్లీకి వెళ్లని జగన్ 11 స్థానాలకు పరిమితమైనప్పుడు ప్రతిపక్ష హోదా కావాలని పట్టుబట్టడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శన మన్నారు. స్టీల్ ప్లాంటుకు రూ.11వేల కోట్లు నిధులు ఇచ్చినా కొంత మంది కార్మిక నాయకులు దీక్షలు చేయడాన్ని తప్పుబట్టారు. స్టీల్ ప్లాంట్ నష్టపోవడానికి అలాంటి వారే ప్రధాన కారణమన్నారు. కూటమి ప్రభుత్వంలోని మంత్రులు పవన్ కల్యాణ్, లోకేశ్ నిరంతరం తమ శాఖల అభివృద్ధి కోసం తపన పడుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఏనాడూ అలాంటి విషయాలు పట్టించుకోలేదని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పరశు రామరాజు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీవిశ్వనాథరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని వైకాపా తీవ్రంగా నష్టపరిచింది - విష్ణుకుమార్ రాజు



ద్రవ్య వినిమయ బిల్లు గురించి మాట్లాడే ముందు గత పాలనలో రాష్ట్రం ఏ రకంగా నాశనమైందో తెలుసు కోవాల్సిన అవసరముందని భాజపా ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం సందర్భంగా జరిగిన చర్చాకార్యక్రమంలో విష్ణు కుమారరాజు ప్రసంగించారు. 1,30,654 కోట్లు అప్పులు రాష్ట్ర విభజన నాటికి ఉంటే టీడీపీ అధికారంలోకి వచ్చే సమయానికి 1,86,409 కోట్లు, 2019 మే 30 నాటికి అప్పు 3,17,134 కోట్లుగా ఉందని గత ఐదేళ్ల దుర్మార్గ, దోపిడీ, అరాచక, విధ్వంసక విధానాలతో 10 లక్షల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి విధ్వంసం జరగలేదన్నారు. అందువల్లే ప్రజలు తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. రాష్ట్రాన్ని అప్పుల భారం నుంచి బయటపడాలంటే కూటమి ప్రభుత్వం అవసరం ఉందన్నారు. 1956 నుంచి 2019 వరకు 66 ఏళ్లలో 3లక్షల 6వేల కోట్లు కాగా ఐదేళ్లల్లో జగన్ 7 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ఇవి కాక లక్షా42 వేల కోట్లు కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించకుండా అప్పులు పెట్టి వెళ్లారన్నారు. ఇలాంటి దారుణ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కూటు ప్రభుత్వం కేంద్ర సహకారంతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఆర్థికంగా అప్పుల భారంలో రాష్ట్రాన్ని ముంచి చీప్ లిక్కర్తో దోపిడీచేసి క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని ఆరోపించారు. లిక్కర్ దోపిడీలో 30 వేల కోట్ల అక్రమాలు జరిగాయన్నారు. ఆర్థిక మంత్రికి డబ్బు అవసరమైతే జగన్‌ను అడగాల్సి ఉందన్నారు. సింగిల్ టైం సెటిల్మెంటుకు జగన్‌కు అవకాశమిస్తే మంచిదని చమత్కరించారు. జగన్ విలాసాలు, విందులు, వినోదాలకు 20 వేలకోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. 2019లో టీడీపీ హయాంలో 13.5 వృద్ధిరేటు ఉందని అదే కొనసాగితే ఇప్పుడు 76వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం వచ్చేదన్నారు.

## రుషికొండ భవనాల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

ఉత్తరాంధ్ర ప్రజలకోసం హైకోర్టు బెంచ్ కేటాయించి దానిని రుషికొండ రాజభవనంలో ఏర్పాటుచేయాలి. విఖపట్నంలోని రుషికొండపై నిర్మిస్తున్న రాజభవనాన్ని సీఎం జగన్ తన కుమార్తెల పెళ్లిళ్ల కోసం కట్టించినట్లు వైకాపా నాయకులే ప్రచారం చేశారు. పర్యాటక శాఖకు చెందిన భవనాలను ధ్వంసం చేసి, సుమారు రూ.500 కోట్ల వ్యయంతో ఈ రాజభవనాన్ని నిర్మించారు. జగన్ తనను శాశ్వత ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. రుషికొండ మీద జగన్ హయాంలో నిర్మించిన భవనాల్లో ఉత్తరాంధ్రుల కోసం ఓ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి. చిన్నపిల్లల్లా పదేపదే అడిగితే ప్రతిపక్ష హోదా రాదు. ఈ విషయం జగన్‌కూ తెలుసూ. ప్రజల్ని తప్పు దారి పట్టించాలనే ఈ అంశాన్ని వాడుకుంటున్నారు. ఆయన రాకపోతే పోయారు. మిగిలిన పది మంది ఎమ్మెల్యేలనైనా సభకు పంపి..వారి నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించేలా చూడాలి. జగన్‌ను నమ్ముకొన్న సొంత తల్లి, చెల్లి ఏమయ్యారో ప్రజలందరికీ తెలుసు. జగన్‌కు 11 సీట్లు మాత్రమే వచ్చాయని ప్రజలందరికీ తెలుసు. కానీ ఆయన ఏదో కోల్పోతున్నట్లు... కూటమి ప్రభుత్వం ఆయనకు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వడం లేదనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చేస్తున్న ద్రోహమేంటో ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దీనిపై చర్చ కూడా జరగాలి. విశాఖ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌కు 15 ఎకరాల భూమిని కేటాయిస్తే, అక్కడ కల్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించవచ్చు. గతంలో ఈ భూమిని కేటాయించినప్పటికీ, కోర్టు కేసుల కారణంగా ఆ పనులు నిలిచిపోయాయి. గతంలో విశాఖపట్నంలో పర్యాటక రంగం ఎంతో



అభివృద్ధి చెందింది. రామకృష్ణ బీచ్ పరిసరాల్లో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలి. కైలాసగిరి, బీచ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. అలాగే, లంబసింగి, అరకులో ప్రభుత్వమే హోటళ్లను నిర్మించి, వాటి నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలి. పర్యాటకానికి బడ్జెట్ లో 0.08% మాత్రమే కేటాయించారు. ఇంకా నిధులు పెంచాలి.

# జగన్‌కు ఆధ్యాత్మికత గురించి మాట్లాడే అర్హత లేదు

ఆధ్యాత్మికత గురించి మాట్లాడే అర్హత వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డికి లేదని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఢిల్లీలోని ఏపీ భవన్‌లో మీడియాతో పేర్కొన్నారు. చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి, మరో బంధువు కరుణాకర రెడ్డికి తితి దే ఛైర్మన్ పదవులను కట్టబెట్టి తిరుమల నెయ్యి కల్తీ ఆరోపణలకు కారణమైన ఆయన ఆధ్యాత్మి కత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంటుందన్నారు. కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి 23 హెక్టార్ల అటవీ భూమి కావాలని 2023లో కేంద్రానికి లేఖ రాసి తర్వాత గాలికొదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 13 ఎకరాల ఆటవీభూమి ఇచ్చేలా కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఒప్పించామన్నారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీ .. ఇలా అన్నింటినీ గాలికొదిలేసిన జగన్ 30 ఏళ్లు కాదు 30 తరాలైనా అధికారంలోకి వచ్చే ప్రసక్తే ఉండదన్నారు. ఆపార్టీ కూడా అంతరించిపోవడం ఖాయమన్నారు.

### ఐదేళ్ల పాలన అస్తవ్యస్తం

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిందని ఆదినారాయణరెడ్డి ఆరోపించారు. అన్నారు. కడప ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలకు మంచి చేయాలనే తలంపుతో నాయకులు రాజకీయం చేస్తుంటారు. ఇందుకు పూర్తి విరుద్ధంగా జగన్‌మోహన్‌రెడ్డి ... ఎవరైనా ఎక్కడైనా చనిపోకపోతారా, పరామర్శ పేరుతో బయటకు రావచ్చు... అని అనుకోవడంతప్ప ప్రజల బాధల గురించి ఏమాత్రం ఆలోచనేలేదు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి చనిపోయిన రోజున తొలుత గుండెపోటుతో



చనిపోయారని చెప్పారు. గంట వ్యవధిలోనే హత్యకు గురయ్యారని, ఆ హత్య మేం చేశామని నిందలు మోపారు. ఆ విషయాలు ప్రజలందరికీ తెలుసు. అబద్ధాలను ప్రచారం చేయడం వారికి మొదటి నుంచి అలవాటుగా మారింది. స్వంత నియోజకవర్గానికి నీరు తెచ్చుకోలేని దౌర్భాగ్య స్థితికి చేరారు. వివేకా హత్య కేసు వేగవంతం కానుంది. త్వరలో దోషులంతా కటకటాలను లెక్కించక తప్పదు అన్నారు.

# దేవుడి మాన్యాలను కాపాడాలి ఎమ్మెల్యే పార్థసారథి

రాష్ట్రంలో దేవునికి మాన్యంగా ఇవ్వాలనుకుంటున్న పొలాలు కూడా ఇప్పుడు కబ్జాకు గురవుతున్నాయి. ఆస్తులు కాపాడాల్సిన గత ప్రభుత్వమే అలవెన్స్ పేరుతో భారం వేసింది. ఈ అంశాన్ని భారతీయ జనతాపార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో 4 లక్షల 10 వేల ఎకరాల దేవాదాయ భూములు ఉన్నాయన్నారు. వీటిలో 1 లక్షా 13 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయని, అలవెన్స్ పేరు మీద ప్రభుత్వం 34 వేల ఎకరాలు తీసుకుంది. జీవో ఎంఎస్ 211, 2015 ప్రకారం హిందూ దేవాలయాల భూములు ప్రభుత్వానివి కావని,



దేవునివి అని స్పష్టంగా ఉంది. ప్రభుత్వం కేవలం కాపలాదారులు మాత్రమే. 2019 వరకు వెయ్యి కోట్లు బకాయిలు ఉండగా, మొత్తంగా 2,400 కోట్లు దేవాలయాలకు ప్రభుత్వం చెల్లించాలి. ప్రభుత్వం ఈ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తుందో స్పష్టం చేయాలి. దేవుని మాన్యాలను కాపాడాలి. కబ్జా దారులను తీవ్రంగా శిక్షించాలి.

### వైద్య సేవలు ఆపుతామనడం సరికాదు

రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద సేవలు అందించ బోమంటూ ఎంపానల్మెంట్ ఆసుపత్రులు ప్రకటించడం సరికాదని బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్న క్రమంలో ఈ తరహా ప్రకటనలు సరికాదన్నారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాలు వేదికగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద సేవలు ఆపేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం రూ.3వేల కోట్లు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కొన్ని నిధులు విడుదల చేసిందన్నారు.







# ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయం సందర్శన

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సేవకు మరో పేరని ప్రధాని శ్రీ నరేంద్రమోడీ అన్నారు. అది భారతీయ ప్రాచీన సంస్కృతికి, ఆధునికీకరణకు వటవృక్షంలాంటిదని చెప్పారు. దాని విలువలు, ఆదర్శాలు జాతీయ చైతన్యాన్ని పరిరక్షిస్తున్నాయని తెలిపారు. ఆయన మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ప్రథమ, ద్వితీయ సర్‌సంఘ్‌చాలక్‌లు కేబీ హెడ్గేవార్, ఎంఎస్ గోల్వాల్కర్‌ల స్మృతి మందిరాలకు వెళ్లి నివాళులు అర్పించారు. సంఘ్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన రెండో ప్రధాని మోడీ. గతంలో వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు 2000లో వెళ్లారు. ఇద్దరూ మూడోసారి ప్రధాని అయిన తర్వాతే ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడం విశేషం. సంఘ్ ప్రాంగణంలో మాధవ్ నేత్రాలయ ఐ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు అనుబంధంగా మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్ భవనానికి మోడీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వందేళ్లుగా 'సంఘటన్', 'సమర్పణ్'తో ఆర్ఎస్ఎస్ చేస్తున్న తపస్సు.. 'వికసిత్-భారత్-2047' లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఇప్పుడు ఫలాలందిస్తోందని తెలిపారు. 'వందేళ్ల తర్వాత సంఘ్ మరో మైలురాయి దిశగా కదులుతోంది. స్వాతంత్ర్య పోరాటంలో 1925-47 సంక్షోభ సమయం. ఇప్పుడు 2025-47 మధ్య కాలం కూడా చాలా కీలకమైనది. భారీ లక్ష్యాలు మన ముందున్నాయి. వచ్చే వెయ్యేళ్లు శక్తిమంతమైన, పురోగామి భారత నిర్మాణానికి మనం శంకుస్థాపన చేయాలి' అని అన్నారు. స్మృతిమందిరం వద్ద ఉన్న సందేశ పుస్తకంలో మోడీ హిందీలో సందేశం రాశారు. హెడ్గేవార్, గోల్వాల్కర్‌ల ఆలోచనలు తనతో పాటు ఎంతో మందికి స్ఫూర్తిని, బలాన్ని ఇచ్చాయన్నారు. ఆయన వెంట సంఘ్ చీఫ్ భాగవత్, కేంద్ర మంత్రిగడ్కరీ, మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ కూడా ఉన్నారు. నాగపూర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించిన 'దీక్షాభూమి'ని కూడా మోడీ సందర్శించారు. 'దీక్షాభూమి' సామాజిక న్యాయానికి, బడుగుల సాధికారతకు చిహ్నమన్నారు. దీక్షాభూమిలోని స్తూపం వద్దకు వెళ్లి 'అంబేద్కర్ అస్థి' వద్ద మోడీ నివాళులు అర్పించారు.









# రాజ్యాంగ లక్ష్యాలను సాకారం చేసే వికసిత భారత్






**మోహన్ యాదవ్,**
**మధ్యప్రదేశ్**
**ముఖ్యమంత్రి**



భారత రాజ్యాంగ మౌలిక స్ఫూర్తి మూలాలు సమ్మిళిత అభివృద్ధి, సామాజిక న్యాయంలో ఉన్నాయి. న్యాయం, అందరికీ సమాన అవకాశాలు మన రాజ్యాంగ మౌలిక సూత్రాలు. విస్తృతమైన విభిన్నతలు కలిగిన విస్తారమైన జనాభాను సమైక్యంగా కలిపి ఉంచే ఒక అసాధారణ దేశం భారత్. భాష, సామాజిక, భౌగోళిక, ఆర్థిక వైరుధ్యాలు ఉన్నప్పటికీ మనమంతా వికసిత భారతం అనే ఒక బృహత్తర లక్ష్యంపై దృష్టి సారించాం. మన స్వాతంత్ర్యం 75వ వార్షికోత్సవం నుంచి 2047లో శతాబ్ది ఉత్సవాలు జరిగే సమయం వరకు ఈ మధ్యలో కాలాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమృతకాలంగా అభివర్ణించారు. 2047లో మన స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి మన జాతీయ నాయకుల స్వప్నాలు సాకారం కావాల్సి ఉంది.

మన రాజ్యాంగం ప్రాథమిక హక్కులకు హామీ ఇస్తూనే మన బాధ్యతల చట్రాన్ని కూడా నిర్దేశిస్తుంది. ఈ నియమాలు మన మార్గాన్ని నిర్దేశిస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే స్థానిక మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్ సంస్థలు ఇలా అన్ని పాలక వ్యవస్థలు సామరస్యంతో కలసి పనిచేయాలని మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. రాజ్యాంగ సభలోని 299 మంది సభ్యుల్లో 19 మంది మధ్యప్రదేశ్ కు చెందినవారు. వీరు రాజ్యాంగ రచనలో కీలకమైన పాత్రలు పోషించారు. మహోవులో జన్మించిన బీఆర్ అంబేద్కర్ మన ప్రధాన రాజ్యాంగ నిర్మాత. మధ్యప్రదేశ్ కు చెందిన ఇతర రాజ్యాంగ ప్రముఖుల్లో హరిసింగ్ గౌర్, రవిశంకర్ శుక్లా, సేథ్ గోవింద దాస్ మొదలైన వారు ఉన్నారు. గౌర్ తన పాండిత్యంతో రాజ్యాంగ రూపురేఖలను నిర్ణయించి హిందూచట్టాలకు భాష్యాలు అందించారు. మహాత్మా గాంధీ రాజ్యాంగ మౌలికస్ఫూర్తిని స్వరాజ్యంతో ముడిపెట్టారు. భాష, స్వయంపాలన, అస్తిత్వం ఆత్మగౌరవం ఇందులో అంతర్భాగాలు. సబ్ కా సాత్, సబ్కా వికాస్ (సమిష్టి కృషి, సమ్మిళిత వృద్ధి) అనే ప్రధానమంత్రి దార్శనికత మన రాజ్యాంగం పీఠికలో ప్రవచించిన విలువలకు కొనసాగింపు. ఇది దేశవ్యాప్తంగా కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈనాడు నీతి అయోగ్ సమావేశాల్లో భారతదేశమంతా ఒకే జట్టు అనే భావన ముఖ్యమంత్రుల్లో బాధ్యతను ప్రేరేపించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. అయితే జవహర్లాల్ నెహ్రూ కేరళలో ఎన్నికైన ప్రభుత్వాన్ని రద్దు చేసినప్పుడు కేంద్రం, రాష్ట్రాల మధ్య ఉన్న రాజ్యాంగ బంధానికి మొదటి దెబ్బ తగిలింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను రద్దు చేయడానికి అధికరణం 356ను దుర్వినియోగం చేయడం ఆ తర్వాత పరిపాటిగా మారింది. ఇది లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిగే సంప్రదాయానికి కూడా విఘాతం కలిగించింది. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒక గడువులో కాకుండా తరచుగా ఎన్నికలు జరుగుతూ వచ్చాయి.


మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలను రాజ్యాంగ నిర్మాతల లక్ష్యాలకు అనుగుణంగా పునర్నిర్వచించి ఒక ఆరోగ్యకరమైన సంప్రదాయాన్ని నెలకొల్పారు. వస్తు, సేవలపన్ను (జీఎస్టీ) మండలి, నీతి ఆయోగ్‌ల ఏర్పాటు ద్వారా రాష్ట్రాలకు తగినంత ప్రాతినిధ్యాన్ని, భాగస్వామ్యాన్ని కల్పించారు. రాజ్యాంగ అధికరణం 356 దుర్వినియోగం ఇప్పుడు ఒక చరిత్రగా మారిపోయింది. రాజ్యాంగ వ్యవస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకున్నారు. రాజ్యాంగ పరిపాలనను, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే దిశలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ఒకచరిత్రాత్మకమైన ముందడుగు. కేంద్రంలో, రాష్ట్రాల్లో వేరువేరు సిద్ధాంతాలు కలిగిన పార్టీలు అధికారంలో ఉండవచ్చు. దీనివల్ల ఒక్కొక్కప్పుడు సంఘర్షణాత్మక వాతావరణం నెలకొంటుంది. అయితే అటువంటి పరిస్థితుల్లో రాజ్యాంగ నియమాల ఉల్లంఘన జరగకుండా చూడటం చాలా ముఖ్యం. మన రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థను నిర్దేశిస్తుంది. ఇది కేంద్రానికి, రాష్ట్రాల

కు కూడా తగినంత స్వయం ప్రతిపత్తిని ఇస్తుంది.

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విభిన్న సైద్ధాంతిక దృక్పథాలు కలిగిన రాష్ట్ర ప్రభుత్వాలతో న్యాయమైన, సహకారాత్మక సంబంధాలను కొనసాగించడానికి, వాటిని బలోపేతం చేయడానికి అర్థం అంతమైన చర్యలు తీసుకుంది. రాజ్యాంగం ప్రతులను సభలోను, బయట ప్రదర్శించిన వారే రాజకీయ ప్రయోజనాల కోసం దాన్ని ఉల్లంఘించి, అవమానించారు. తద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచారు. జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించి అధికరణం 370 ని రద్దు చేయడం రాజ్యాంగ గౌరవాన్ని, పవిత్రతను కాపాడే విషయంలో మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

రాజ్యాంగం పట్ల ప్రధాని మోదీ, బిజెపిలకు గల గౌరవ మర్యాదలకు, నమ్మకానికి నిదర్శనం ఈ నిర్ణయం.

సమ్మిళితత్వం, సామాజిక న్యాయం, సాంస్కృతిక, రాజ్యాంగ విలువలు పునాదిగా కలిగిన పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్య చైతన్యానికి పట్టుగొమ్మ. ఈ లక్ష్యాల పట్ల నిబద్ధతతో మధ్య ప్రదేశ్ లోని బిజెపి ప్రభుత్వం పని చేస్తోంది. ఒక మంచి ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండటమే కాకుండా శాంతి, భద్రత, సామరస్యం, సమాన అవకాశాలను పెంపొందిస్తూ సమాజంలో అందుకు తగిన వాతావరణం సృష్టించడానికి నిరంతరం కృషి చేస్తుంది. వికసిత మధ్యప్రదేశ్ లక్ష్యం వికసిత భారత్ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. మధ్యప్రదేశ్ ఈ జాతీయ లక్ష్యానికి సంపూర్ణంగా కట్టుబడి ఉంది. భారత్ ఏ 2047 కింద మధ్యప్రదేశ్ ఇంధనం, అంతర్రాష్ట్ర సమన్వయం, సాంస్కృతిక, సామాజిక పునరుజ్జీవనంతో సహా అనేక రంగాల్లో క్రియాశీలంగా పనిచేస్తోంది. కెన్–బెత్వ, పార్వతీ–కాళీ, సింధు–చంబల్ నది అనుసంధాన ప్రాజెక్టులు చారిత్రాత్మకమైనవి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాల సహకారానికి, దూరదృష్టికి ఇవి తార్కాణాలు. ఈనదుల అనుసంధాన ప్రాజెక్టు అంతర్రాష్ట్ర సహకారానికి, సహకారాత్మక సమాఖ్య స్ఫూర్తికి ఒక అపూర్వమైన ఉదాహరణ.






"వారసత్వం, అభివృద్ధి" అనే లక్ష్యంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం గ్యాన్ (గరీబ్, యూత్, అన్నదాత, నారి–పేదలు, యువత, రైతులు, మహిళలు) కార్యక్రమాలు, పథకాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తోంది. పేదలు, యువత, రైతులు, మహిళల సమ్మిళిత, సంపూర్ణ అభివృద్ధి, సాధికారీకరత దిశగా శరవేగంగా చర్యలు తీసుకుంటోంది. కేంద్రంతో సమన్వయంతో పనిచేయడం ద్వారా మధ్యప్రదేశ్ అటు రాజ్యాంగ స్ఫూర్తికి, ఇటు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తన దార్శనికతను, సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నది.



# ఉగ్రవాదం, వేర్పాటువాదంపై పోరాటానికి సహకారం



ఉగ్రవాదాన్ని, వేర్పాటువాదన్ని ఎట్టిపరిస్థితుల్లో నూ సహించేది లేదని ప్రధాని మోడీ పునరుద్ఘా టించారు. 2019లో క్రైస్ట్ చర్చ్ నగరంపై జరిగి న దాడి అయినా, 2008లో ముంబైపై దాడి అయినా తమవైఖరి ఒకటేనని తేల్చిచెప్పారు. ఉగ్రవాదులు, వేర్పాటు వాదులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సహకారాన్ని కొనసాగిస్తామని చెప్పారు. భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్తో ద్వైపాక్షిక భేటీ అనంతరం మోడీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. న్యూజిలాండ్‌లో కొన్నిశక్తులు భారత్ వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతున్న విషయాన్ని క్రిస్టోఫర్ దృష్టికి మోడీ తీసుకెళ్లారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వ్యతిరేకంగా భారత్‌కు న్యూజిలాండ్ ప్రభుత్వం సాయం చేస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు చర్చలు ప్రారంభించాలని భారత్, న్యూజిలాండ్ నిర్ణయించాయి. రక్షణ, భద్రతాపరమైన సంబంధాలు బలోపేతం సహా సంస్థాగతపర్చాలని నిశ్చయించాయి. రక్షణ రంగంలో సహకారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని అంగీకారానికి వచ్చాయి. వాణిజ్యం, వ్యవసాయం, విద్య, రక్షణ రంగాల్లో సంబంధాలను విస్తృతపర్చుకోవాలని ఇరువురు నాయకులు నిర్ణయించారు. ఈమేరకు ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇరుదేశాలు అభివృద్ధి విధానాలను మాత్రమే విశ్వసిస్తాయని, విస్తరణవాదాన్ని కాదన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యల గురించి ప్రధాని మోడీతో చర్చించానని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ తెలిపారు.

## భారత్‌లో న్యూజిలాండ్ ప్రధాని శ్రీ క్రిస్టోఫర్ లక్సన్ అధికారిక పర్యటన

### ఒప్పందాలు

1. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై భారత్, న్యూజిలాండ్ మధ్య సంప్రదింపులు.

2. వృత్తినిపుణులు, నైపుణ్యం కలిగిన కార్మికుల రాకపోకలకు మార్గాన్ని సుగమం చేసే ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి భారత్, న్యూజిలాండ్ మధ్య సంప్రదింపులు.

3. ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనీషియేటివ్ (ఐపీఓఐ)లో న్యూజిలాండ్ చేరింది.

4. విపత్తు నిరోధక మౌలిక వసతుల కల్పనకు పనిచేసే సంకీర్ణం (కొయలిషన్ ఫర్ డిజాస్టర్ రిజిలియంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్..'సీడీఆర్ఐ')లో సభ్యదేశంగా న్యూజిలాండ్ చేరింది.

### ద్వైపాక్షిక పత్రాలు:

1. సంయుక్త ప్రకటన

2. రక్షణ రంగంలో సహకారం దిశగా.. భారత రక్షణ మంత్రిత్వ శాఖకు, న్యూజిలాండ్ రక్షణ మంత్రిత్వ శాఖకు మధ్య అవగాహన ఒప్పందం.

3. భారత పరోక్ష పన్నులు, కస్టమ్స్ కేంద్ర మండలి.. 'సీబీఐసీ'కి, న్యూజిలాండ్ కస్టమ్స్ సర్వీసుకు మధ్య ఆథరైజ్డ్ ఎకనామిక్ ఆపరేటర్-



# ప్రధాని మోదీతో తులసీ గబ్బార్డ్ భేటీ

రైసినా డైలాగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారత్‌కు విచ్చేసిన అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోడీతో దిల్లీలో భేటీ అయ్యారు. త్వరలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను స్వాగతించేందుకు 140 కోట్లమంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఆమెతో మోడీ చెప్పారు. ఉగ్రవాదం, సైబర్ ముప్పును ఎదుర్కోవ డంలో సహకారంపై ఇరువురు చర్చించుకున్నారు. మహాకుంభమేళా గంగాజలాన్ని గబ్బార్డ్కు మోడీ అంద జేయగా.. ప్రధానికి ఆమె రుద్రాక్షమాల బహూకరించా రు. గబ్బార్డ్‌తో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ విడిగా సమావేశమయ్యారు.



## మోదీ-ట్రంప్ సమష్టి లక్ష్యాలపై దృష్టి

ప్రధాని నరేంద్రమోడీ, అధ్యక్షుడు ట్రంప్ మంచి మిత్రులు. సమష్టి లక్ష్యా లపై వారు దృష్టిపెట్టారు. భారత్-అమెరికా సంబంధాలెంతో పురాతనమై నవి. వాటిని బలో పేతం చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనాలను గుర్తిస్తున్నాయి. శాంతి, సుసంపన్నత, స్వేచ్ఛ, భద్రత వంటి అంశాలు కేంద్రంగా ఇవి ఉన్నాయి. ఉక్రెయిన్– రష్యా యుద్ధాన్ని ట్రంప్ చాలా స్పష్టమైన వైఖరితో చూస్తున్నారు. యుద్ధాన్ని ముగించడానికే ప్రాధాన్యమిస్తున్నారు" అని గబ్బార్డ్ వెల్లడించారు.

మ్యూచువల్ రికగ్నిషన్ అగ్రిమెంట్ (ఏఈఓ– ఎంఆర్ఏ) కుదిరింది.

4. తోటల పెంపకం దిశగా.. భారత వ్యవసా య, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు, న్యూజిలాండ్ ప్రాథమిక పరిశ్రమల మంత్రిత్వ శాఖకు మధ్య సహకార ఒప్పందం.

5. అటవీ ప్రాంతాలను విస్తరించే అంశంపై భారత పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖకు, న్యూజిలాండ్ ప్రాథమిక పరిశ్రమల మంత్రిత్వ శాఖకు మధ్య ఆసక్తి వ్యక్తీకరణ పత్రంపై సంతకాలయ్యాయి.

6. విద్యా రంగంలో సహకారం దిశగా.. భారత విద్యా మంత్రిత్వ శాఖకు, న్యూజిలాండ్ విద్యా మంత్రిత్వ శాఖకు మధ్య ఒప్పందం.

7. క్రీడారంగంలో సహకారం దిశగా.. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు, న్యూజిలాండ్ ప్రభుత్వ ఆధీనంలోని స్పోర్ట్ న్యూజిలాండ్‌కు మధ్య అవగాహన ఒప్పందం.




## రైసినా డైలాగ్ ప్రారంభం

భౌగోళిక రాజకీయాలు, ఆర్థికం, భద్రతపై దృష్టి సారించిన అంతర్జాతీయ సదస్సు రైసినా డైలాగ్ 10వ ఎడిషన్‌ను ప్రధాని మోడీ న్యూఢిల్లీలో ప్రారంభించారు. మార్చి 17 నుండి మార్చి 19 వరకు జరిగే ఈ మూడు రోజుల కార్యక్రమం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లను చర్చించడానికి 130 కి పైగా దేశాల నాయకు లు, దౌత్యవేత్తలు, నిపుణులను ఒకచోట చేర్చు తుంది. ఈ సంవత్సరం రైసినా డైలాగ్ అంతర్జా తీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. వాతావరణ మార్పు, డిజిటల్ పాలన, వాణిజ్యం, శాంతిస్థాపన వంటి అంశాల పై దృష్టి సారించింది. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేష న్ విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, 'రైసినా డైలాగ్ అనేది బహుళ-భాగస్వామ్య, క్రాస్-సెక్టోరల్ చర్చ.

# వృథాకు కళ్లెం... ప్రగతికి బీజం



సమున్నతమైన భరతజాతి సగర్వంగా తలెత్తుకొనేలా... ప్రగతిపథంలో దూసుకెళుతూ అంతర్జాతీయస్థాయిలో అంతెత్తున నిలుస్తూ... ప్రపంచస్థాయిలో అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన భారత్...అభివృద్ధిపరంగా మరిన్ని మైలురాళ్లు అధిగమించి ముందుకెళ్లాల్సిన తరుణమిది. ఎన్నికల పేరుతో వేలకోట్ల వృథా వ్యయాన్ని నియంత్రించి, పటిష్టమైన పాలనాయంత్రాంగాన్ని సమర్థంగా వినియోగించుకుంటే...విశ్వవిజేతగా ఎదగడం ఏమంత కష్టతరం కానేకాదు.. యావత్ భారత జాతి మొత్తం ఏకపక్షంగా ఎన్నికల వ్యయ నియంత్రణకు కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్న ప్రయత్నాలకు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. కేంద్రంలోని లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు, స్థానిక సంస్థలకు ఒకేదఫా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ప్రభుత్వం సమాయత్తం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం చేసిన సూచన ఎంతో శుభప్రదమైనది. ఎన్నికల కమిషన్ సూచనకు దేశ ప్రజలంతా ఏకపక్షంగా మద్దతు తెలపాల్సిన అవసరం ఎంతైనా వుంది. జమిలి ఎన్నికల నిర్వహణతో భారీ వ్యయనియంత్రణ జరగడంతో పాటు, ప్రగతిపనుల నిర్వహణ నిరాటంకంగా కొనసాగేందుకు దోహదపడుతుందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు.

## ఒకేసారి ఎన్నికలు

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు..

### వన్ నేషన్- వన్ ఎలక్షన్



'ఐక్యత కోసం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా మేము ఇప్పుడు వన్ నేషన్- వన్ ఎలక్షన్ కోసం పని చేస్తున్నాం. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. భారత దేశ వనరులను అభివృద్ధి చేస్తుంది. వికసిత్ భారత్ స్వప్నాలను కొత్త పురోగతి, శ్రేయస్సు దిశగా నడిపిస్తుంది.”

– రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా గుజరాత్ లోని కేవడియాలో 2024, అక్టోబర్ 31న ప్రధాని నరేంద్రమోడీ ఉద్ఘాటన

కేంద్రంలోని లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడమే ఈ జమిలి ఎన్నికల సారాంశం. వన్ నేషన్... వన్ ఎలక్షన్ ద్వారా దేశానికి వేల కోట్ల రూపాయల వృథా ఖర్చు తగ్గి, తద్వారా అభివృద్ధి పనులకు కొత్త బీజాలు నెలకొనే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత ఎన్నికల విధానంలో సంవత్సరంలో ఎప్పుడూ ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. తద్వారా ముఖ్యంగా ఎన్నికల కోడ్ ప్రగతిపనులకు తీవ్రఅడ్డంకిగా మారుతోంది. జాతీయ ప్రాజెక్టులైతేనేమి, ఆయా రాష్ట్రాల అభివృద్ధి పనులైతేనేమి ఎన్నికల నిబంధనవాళి చట్రంలో ఇరుక్కుపోయి, ప్రజలకు ప్రగతి ఫలాలు దూరం కావడం...లేదా ఆలస్యం కావడం సాగుతోంది.

## క్రమబద్ధంగా ఎన్నికల నిర్వహణ

రాష్ట్రాల అసెంబ్లీలు, లోక్‌సభ, స్థానిక

**వేటుకూరి సూర్య నారాయణ రాజు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



సంస్థలకు ఒకేదఫా ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఎన్నికల నిర్వహణ ఒక క్రమబద్ధంగా సాగుతుంది. అలాగే పరిపాలనా సామర్థ్యం పెంపొందుతుంది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికై 2023లో, నాటి రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటయ్యింది. ఆరు నెలల పాటు సలహా సంప్రదింపుల అనంతరం ఈ కమిటీ తన నివేదికను ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. తర్వాత దీనికి అనుగుణంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్ డీఏ ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ) బిల్, రాజ్యాంగం (129వ సవరణ) బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. విస్తృతమైన సలహా సంప్రదింపుల కోసం ఒక జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమించాలని నిర్ణయించింది.

## తొలినాళ్లలో ఒకేదఫా ఎన్నికలు

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో కేంద్రంలోని లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేదఫా ఎన్నికలు జరిగాయి. తర్వాత కొన్నాళ్లకు ఈ పద్ధతికి నాటి ప్రభుత్వాలు మంగళం

పొడాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణ, అలాగే వివిధ రాష్ట్రాలకు ఒక్కోదఫా ఎన్నికలు నిర్వహించాల్సి రావడంలో లోటుపాట్లను గుర్తించిన ఎన్నికల కమిషన్ 1983లో జమిలి ఎన్నికల ప్రతిపాదన చేసింది. అప్పటికే ఈ జమిలి ఎన్నికల విధానానికి జై కొట్టిన భారతీయ జనతా పార్టీ.. ఎప్పుడో 1984 ఎన్నికల మానిఫెస్టోలో కూడా ఈప్రతిపాదనను అధికారికంగా తీసుకొచ్చింది. ఇప్పటికీ బీజేపీ వన్ నేషన్... వన్ ఎలక్షన్ విధానానికి సిద్ధాంతపరంగా త్రికరణశుద్ధిగా కట్టుబడి వుంది. ఏళ్ల క్రితం నుంచీ ప్రతిపాదిస్తున్నాకూడా పార్లమెంట్‌లో బీజేపీకి సరిపడా మెజారిటీ లేకపోవడం, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఈ అంశాన్ని ముందుకు తీసుకు రావడంలో వైఫల్యం చెందడం వల్ల ఇప్పటిదాకా జమిలి ఎన్నికల అంశం అంకురం దశను దాటి ముందుకు సాగలేదు. 2019, 2024 ఎన్నికల మేనిఫెస్టోలలోనూ భారతీయ జనతా పార్టీ జమిలి ఎన్నికల విషయంలో తమ నిబద్ధతను స్పష్టం చేస్తూ ప్రకటించింది. ఖర్చులను తగ్గించడానికి, ప్రభుత్వ వనరులు, భద్రతా బలగాల సమర్థమంతమైన వినియోగానికి, సమర్థమైన విధాన ప్రణాళికల కోసం పార్లమెంట్, రాష్ట్రఅసెంబ్లీలు, స్థానిక సంస్థలకు జమిలి ఎన్నికల ఆలోచనకు తాము కట్టుబడి ఉన్నామని బీజేపీ ప్రకటించింది. ఈ అంశంపై అన్ని పార్టీలతో ఏకాభిప్రాయం సాధించడానికి ప్రయత్నిస్తామని చాటి చెప్పింది.

## అసలు జమిలీ ఎన్నికల అవసరం ఏమిటి?

రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికల కోసం కేంద్రప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తోంది. వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్లే భారీగా ఖర్చు పెట్టాల్సి ఉంటోందని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఇలా ప్రజాధనం వృథా అవుతోందని దాన్ని అరికట్టేందుకే జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.

2019 లో అన్ని రాజకీయపక్షాలకు కలిపి లోక్‌సభ ఎన్నికల వ్యయం రూ. 55,000-60,



000 కోట్లు కాగా 2024 లో ఎన్నికల అంచనా వ్యయం సుమారు రూ.1.35 లక్షలకోట్లు.అనధికార ప్రచారఖర్చులు మొత్తం వ్యయాన్ని మరింత పెంచుతాయనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. 2023లో ఐదురాష్ట్రాల ఎన్నికల సమయంలో రూ. 1,760 కోట్ల విలువైన సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు భారత ఎన్నికల కమిషన్ నివేదించింది. వనరులపై వ్యయాన్ని తగ్గించడం ద్వారా రూ. 12,000 కోట్ల పొదుపు జరిగింది. లెక్కల్లో చూపని నిధులను అదుపు చేశారు. ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ సులభతరం అయింది. నల్లధనం, అవినీతి తగ్గుముఖం పట్టాయి. అప్పట్లో సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అనే సంస్థ ఈ ఖర్చుల వివరాలు తెలిపింది.

## జమిలి ఎన్నికల వల్ల ప్రయోజనాలు...

లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. భారీగా ప్రభుత్వ ధనం దుబారా తగ్గి.. ఖర్చులు కలిసి వస్తాయని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. దీంతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్నికూడా సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా అధికారులు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమై ఉంటే పరిపాలనపై ప్రభావంపడుతుంది.అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే.. సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. దీంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు తరచూ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం కూడా తగ్గుతుంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్లు ఒకేసారి వచ్చి ఓటింగ్ వేయడం వల్ల పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని లా కమిషన్ వెల్లడించింది.

స్వీడన్లో ప్రతి నాలుగేళ్ళకొకసారి జాతీయ, ప్రాంతీయ, స్థానిక ఎన్నికలు జరుగుతాయి. అలాగే దక్షిణాఫ్రికాలో సాధారణ ఎన్నికలు ప్రతి 5 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. జాతీయ, ప్రావిన్షియల్ శాసనసభలకు ఏకకాలంలో ఓటర్లు తమ నాయకులను ఎన్నుకుంటారు. దీనివల్ల పోలింగ్ స్టేషన్లు, ఎన్నికల సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది నియామకాల వంటి అంశాల్లో వ్యయం గణనీయంగా తగ్గుతుంది.

యావత్ భారత్ ప్రజానీకం ఈ అంశాన్ని ప్రాధాన్యాంశంగా పరిగణించి ఎన్నికల కమిషన్ ప్రతిపాదనకు ఏకపక్షంగా మద్దతు తెలపాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను ఆకాంక్షించే ప్రతి పౌరుడి ప్రథమ కర్తవ్యం కావాలి ఈ అంశం.. జమిలి ఎన్నికల ప్రతిపాదనకు మద్దతునిస్తూ... అంతర్జాతీయంగా భారత్ ఖ్యాతిని మరింతలా ఇనుమడింపజేయాల్సిన తరుణం ఆసన్నమయ్యింది. పదండి ముందుకు.. కలిసి నడుద్దాం.. ఈ ప్రతిపాదనకు

# విశ్వసనీయతే ప్రజాబలం



## పాడ్ క్యాస్ట్‌లో లెక్స్ ఫ్రిడ్మాన్‌తో ప్రధాని సంభాషణ

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఫిబ్రవరి 16 న పాడ్ క్యాస్ట్ ద్వారా లెక్స్ ఫ్రిడ్మాన్‌తో జరిపిన సంభాషణలో అనేక అంశాల గురించి ముచ్చటించారు. ఆత్మీయంగా జరిగిన సంభాషణలో భాగంగా ఉపవాసాలు ఎందుకు చేపడతారు. నిరాహారంగా ఉండటం ఎలా సాధ్యం అన్న ఫ్రిడ్మాన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, తన ఉపవాస దీక్షకు గౌరవ సూచకంగా ఫ్రిడ్మాన్ కూడా ఉపవాసాన్ని చేపట్టినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. "భారతదేశంలో మతపరమైన ఆచార వ్యవహారాలు నిత్య జీవితంతో పెనువేసుకుని ఉంటాయి." అని తెలియజేస్తూ, హిందూ మతం కేవలం ఆచార వ్యవహారాలకే పరిమితం కాదని, దేశ అత్యున్నత న్యాయస్థానం వివరించినట్టు జీవితానికి దిశానిర్దేశం చేసే సిద్ధాంతమని వెల్లడించారు. ఉపవాసం వల్ల క్రమశిక్షణ అలవడుతుందని, మనస్సు, శరీరాలమధ్య సమన్వయం మెరుగవుతుందని చెప్పారు.

### ఉపవాసాలపై

ఉపవాసాలు, కొన్నిసార్లు తొమ్మిది రోజుల పాటు కొనసాగే దీర్ఘ ఉపవాసాలతో ప్రపంచ వేదికపై నాయకుడిగా తనపాత్రను ఎలా నిర్వర్తించగలుగుతారని అడిగినప్పుడు, శ్రీ మోడీ ప్రాచీన భారతీయ సంప్రదాయమైన చాతుర్మాస దీక్ష గురించి ప్రస్తావించారు. వర్షాకాలంలో జీర్ణక్రియ సహజంగానే మందగిస్తుందని, ఆ సమయంలో చాలామంది భారతీయులు రోజుకు ఒకపూట మాత్రమే భోజనంచేసే విధానాన్ని అనుసరిస్తారని వ్యాఖ్యానించారు. ఈ సంప్రదాయం జూన్ మధ్యలో ప్రారంభమై నవంబర్లో దీపావళి తర్వాత వరకూ – అంటే, దాదాపు నాలుగు నుండి నాలుగున్నర నెలల వరకు కొనసాగుతుందని చెప్పారు. సెప్టెంబర్ లేదా అక్టోబరులో నిర్వహించే దసరా పండుగ సమయంలో, శక్తి, భక్తి క్రమశిక్షణకు మారుపేరైన నవరాత్రి పర్వదినాల తొమ్మిది రోజుల పాటూ తాను ఎటువంటి ఆహారాన్ని స్వీకరించనని, కేవలం వేడినీటిని మాత్రమే తాగుతానని చెప్పారు. ఉపవాసదీక్ష చేస్తున్న సమయంలో, అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ బరాక్ ఒబామాతో వైట్ హౌస్లో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా జరిగిన ఒక ఉదాహరణను శ్రీ మోడీ పంచుకున్నారు.

### బాల్యంలో

జీవితపు తొలి రోజుల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఉత్తర గుజరాత్, మెహసానా జిల్లా వడ్ నగర్‌లో తాను జన్మించానని, ఆ ప్రాంతపు చారిత్రక ప్రాముఖ్యం గురించి వివరించారు. వడ్‌నగర్ చైనా యాత్రికుడు హుయాన్ సాంగ్ వంటి వారిని ఆకర్షించిన బౌద్ధ క్షేత్రమని, 1400 కాలంలో ప్రముఖ బౌద్ధ విద్యాకేంద్రంగా విలసిల్లిందని చెప్పారు. యువతకు ఇచ్చే సందేశం గురించిన ప్రశ్నకు సమాధానమిస్తూ, యువత ఓపిక, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, సవాళ్ళు జీవితంలో భాగమైనప్పటికీ అవి వ్యక్తి లక్ష్యాన్ని ప్రభావితం చేయరాదని చెప్పారు. కష్టాలు సహనానికి పరీక్షలని, అవి మనిషిని ఓడించడానికి కాక, బలోపేతం చేయడం కోసం ఎదురావుతాయని అంటూ ప్రతి సంక్షోభం అభివృద్ధికి అవకాశాన్ని అందిస్తుందని అన్నారు.

### హిమాలయ పర్యటనపై

ఆయనను హిమాలయాలకు వెళ్లడాన్ని గురించి అడిగినప్పుడు, శ్రీ మోడీ ఒక చిన్న పట్టణంలో తాను పెరిగిన సంగతిని తెలిపారు. అక్కడ సమష్టి జీవనానికి పెద్దపీట వేశారన్నారు. తాను తరచు స్థానిక గ్రంథాలయానికి వెళ్లేవాడినని, స్వామి వివేకానంద, ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి వారిని గురించి పుస్తకాలలో చదివి ప్రేరణను పొందేవాడినన్నారు. స్వామి వివేకానంద బోధనలు తనపై కలగజేసిన ప్రభావాన్ని ఆయన వివరించారు. అనారోగ్యం పాలబడ్డ తన తల్లికి సహాయం చేయాల్సిన అవసరం వివేకానందకు ఉన్నప్పటికీ ధ్యాన సమయంలో కాళీమాతను ఏమయినా అడగడానికి నోరు కదపలేక పోయిన అనుభవాన్ని గురించి శ్రీ మోదీ ప్రధానంగా ప్రస్తావించారు.

### ఆర్ఎస్ఎస్ ప్రభావం

తొలి రోజుల్లో తనపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చూపిన ప్రభావాన్ని చర్చిస్తూ, దేశభక్తిపూరిత గేయాలంటే తనకు చిన్న



తాను గుజరాత్లో పుట్టానని, తన మాతృభాష కూడా గుజరాతీయేనని వివరించారు. గాంధీకి ఒక న్యాయవాదిగా విదేశాల్లో అవకాశాలకు కొదవ లేక పోయినప్పటికీ, కర్తవ్య పరాయణత్వం, కుటుంబ విలువల పట్ల మక్కువ.. ఇవి ఆయనకు మార్గదర్శనం చేయగా ఆయన తన జీవనాన్ని భారతదేశ ప్రజలకు సేవ చేయడానికే అంకితం చేయాలని సంకల్పించుకొన్నారని శ్రీ మోడీ అన్నారు. గాంధీ సిద్ధాంతాలు, చేతలు ఈ నాటికీ భారత్లో ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తూనే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛత ముఖ్యమని గాంధీ చెబుతూ వచ్చారు... ఆయన దీనిని స్వయంగా ఆచరించి చూపెట్టారు.

నేటి కాలమాన పరిస్థితుల్లోనూ మహాత్మాగాంధీ ఔచిత్యాన్ని ప్రస్తావిస్తూ– ఆయన వారసత్వం కాలాన్ని జయించిందని శ్రీ మోడీ స్పష్టంచేశారు. ఈ సందర్భంగా తన కర్తవ్య నిబద్ధతను గుర్తుచేస్తూ– తన ధైర్యం తన పేరుతో కాకుండా 140 కోట్ల మంది దేశవాసుల మద్దతు, అనాదిగా వస్తున్న వేల ఏళ్ల సంస్కృతి–వారసత్వాలతో ముడిపడి ఉన్నదని వివరించారు. "నేనొక ప్రపంచ నాయకుడితో కరచాలనం చేస్తున్నానంటే, అది మోదీ ఒక్కడు కాదు... 140 కోట్ల మంది భారతీయులు చేయి కలుపుతున్నారని అర్థం" అని సవినయంగా పేర్కొన్నారు.

ప్పటి నుంచీ ఎంతో మక్కువ ఉండేదని, ముఖ్యంగా మకోషి అనే అతను ఒక డప్పు తీసుకుని తమ ఊరికి వచ్చి పాడే పాటలు తనకు బాగా నచ్చేవన్నారు. ఏ పనిని అయినా సరే.. అది చదువుకోవడం, లేదా వ్యాయామం చేయడం, లేదా దేశంకోసం పాటుపడడం.. ఇలా ఏదయినా, ఒక ప్రయోజనం ఉండే పనిచేయాలనే కీలక విలువల్ని తనలో పాదుగొల్పింది ఆర్ఎస్ఎస్ అని ఆయన వివరించారు. జీవనంలో ఒక పరమార్థంతో ముందుకు సాగడానికి ఆర్ఎస్ఎస్ ఒక స్పష్టమైన దిశను అందిస్తుందని శ్రీ మోడీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ 100వ వార్షికోత్సవానికి చేరువ అవుతోందని, ప్రపంచవ్యాప్తంగా లక్షల కొద్దీ స్వయంసేవకులున్న భారీ సంస్థ అని ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రేరణగా నిలవడంతో, అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి..

## సాంస్కృతిక గుర్తింపు

భారత్ గురించి శ్రీ మోడీ మాట్లాడుతూ భారత్‌కు ఒక సాంస్కృతిక గుర్తింపు ఉందని, భారత్ నాగరికత వేల సంవత్సరాల నాటిదన్నారు. వందకు పైగా భాషలు, వేల కొద్దీ మాండలికాలతో విలసిల్లుతున్న భారత్ సువిశాలత్వాన్ని ఆయన ప్రధానంగా చాటిచెబుతూ, ప్రతి ఇరవై మైళ్లకు భాష, ఆచారాలు, వంట పద్ధతులు, వస్త్రధారణ మారిపోతూ ఉంటాయని, ఇంతటి వైవిధ్యం నెలకొన్నప్పటికీ ఈ దేశాన్ని ఒక ఉమ్మడి బంధం కలిపి ఉంచుతోందన్నారు. భగవాన్ రాముని కథలు భారత్ నలుమూలల ప్రతిధ్వనిస్తుంటాయి, భగవాన్ రాముని ప్రేరణతో ప్రతి ప్రాంతంలోనూ వ్యక్తులకు పేర్లు పెట్టుకోవడాన్ని గమనించవచ్చన్నారు. గుజరాత్లో రాంభాయి అని ఉంటే, తమిళ నాడులో రామచంద్రన్ అని, మహారాష్ట్రలో రాం భావూ అనే పేరు చలామణిలో ఉంటాయని వివరించారు. ఈ అద్వితీయ సాంస్కృతిక బంధమే ఇండియాను ఒకే నాగరికతగా పెనవేస్తోందని ఆయన అభివర్ణించారు.

గాంధీ మహాత్ముని వారసత్వం, స్వాతంత్ర్యం కోసం భారత్ పోరాడిన తీరును ప్రధానమంత్రి చర్చిస్తూ– మహాత్మాగాంధీ మాదిరిగా–

## ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనపై

ఉక్రెయిన్లో శాంతి స్థాపన మార్గాన్వేషణపై శ్రీ మోడీ మాట్లాడుతూ– బుద్ధుడు, మహాత్మా గాంధీలకు జన్మనిచ్చిన భరతభూమికి తాను ప్రాతినిధ్యం వహిస్తున్నానని గుర్తుచేశారు. ఆ మహనీయుల బోధనలు, కార్యాచరణ పూర్తిగా శాంతికి అంకితమయ్యాయని గుర్తుచేశారు. బలమైన సాంస్కృతిక–చారిత్రక నేపథ్యంగల భారత్ శాంతి గురించి మాట్లాడితే ప్రపంచం తప్పక వింటుందని ఆయన స్పష్టం చేశారు. భారతీయులు ఎన్నడూ సంఘర్షణను కోరుకోరని, సామరస్యాన్ని సమర్థించే శాంతి ప్రియులని పేర్కొన్నారు.

భారత్–పాక్ సంబంధాల అంశాన్ని ప్రస్తావిస్తూ– దేశ విభజన సందర్భంగా 1947నాటి బాధాకర వాస్తవికతను వివరించారు. ఆనాటి





హింస, రక్తపాతం, విషాదాలను కళ్లకు కడుతూ- పొక్కుంచి క్షతగాత్రులు, శవాలు నిండిన రైళ్లు రావడంవంటి బీభత్స దృశ్యాలను గుర్తుచేశారు. సామరస్యపూర్వక సహజీవనాన్నే భారత్సదా అభిలషిస్తున్నా, పాక్మాత్రం ప్రచ్ఛన్న యుద్ధంతో శత్రుమార్గాన్నే ఎంచుకున్నదని విచారం వ్యక్తంచేశారు. రక్తపాతం, ఉగ్రవాదం కేంద్రకంగా పెరుగుతున్న భావజాలం ప్రయోజనమేమిటని ప్రధానమంత్రి ప్రశ్నించారు. ఉగ్రవాదం భారత్కు మాత్రమేగాక, యావత్ ప్రపంచానికీ ముప్పేనని స్పష్టం చేశారు.

క్రీడల ఏకీకరణ శక్తి గురించి స్పష్టం చేస్తూ- ప్రజానీకం మధ్య విస్తృత అనుసంధానానికి దోహదం చేయడమేగాక ప్రపంచాన్ని శక్తిమంతం చేయగలవని శ్రీ మోడీ అన్నారు. "మానవాళి పరిణామంలో క్రీడలకు కీలక పాత్ర ఉంది. అవి కేవలం ఆటలు కాదు... అవి దేశాల మధ్య, ప్రజల మధ్య ఐక్యభావనను ప్రోదిచేస్తాయి" అన్నారు.

అమెరికా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ డొనాల్డ్ ట్రంప్ గురించి అడిగినప్పుడు- హ్యూస్టన్లో నిర్వహించిన "హౌడీ మోడీ" సభను, ప్రేక్షకులతో కిక్కిరిసిన స్టేడియంలో తామిద్దరం ప్రసంగించడాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అధ్యక్షుడు ట్రంప్ వినమ్రతను ప్రస్తావిస్తూ- తన ప్రసంగ సమయంలో ప్రేక్షకులలో కూర్చోవడాన్ని... తర్వాత స్టేడియంలో తనతో నడుస్తూ ప్రజలకు అభివాదం చేయడాన్ని, పరస్పర విశ్వాసం-బలమైన స్నేహబంధం ప్రదర్శించిన తీరును ఆయన జ్ఞాపకం చేసుకున్నారు.

భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలను ప్రస్తావించగా- పరస్పర అనుభవాల నుంచి పాఠాలు స్వీకరించడం, ప్రపంచ శ్రేయస్సుకు దోహదపడటంలో రెండు దేశాలకుగల ఉమ్మడి చరిత్రను ప్రధాని ఉటంకించారు. ఒకనాడు ప్రపంచ 'జిడిపి' 50 శాతం వాటా భారత్-చైనాలదేనని, ఈ విషయంలో రెండు దేశాలు పోషించిన పాత్రకు ఇది నిదర్శనమని చెప్పారు. భారత్లో పుట్టిన బౌద్ధం చైనాపై విస్తృత ప్రభావం చూపడాన్ని ప్రస్తావిస్తూ- లోతైన సాంస్కృతిక సంబంధాలకు ఇదే రుజువని వ్యాఖ్యానించారు.

ప్రపంచ ఉద్రిక్తతలను, కోవిడ్-19 నుంచి నేర్చుకున్న పాఠాలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. ప్రతి దేశానికిగల పరిమితులు తేటతెల్లం కావడమేగాక ఐక్యత అవసరాన్ని ఈ పరిణామాలు విస్పష్టం చేశాయని చెప్పారు. శాంతి వైపు పయనించే బదులు ప్రపంచం మరింత విచ్ఛిన్నం వైపు సాగిందని, ఫలితంగా పరిస్థితులు అనిశ్చితికి, సంఘర్షణల తీవ్రతకు దారితీశాయని వ్యాఖ్యానించారు. సంస్కరణలు ప్రవేశపెట్టకపోవడం, అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన వల్ల ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ వ్యవస్థల ఔచిత్యమే సందిగ్ధంలో పడిందని ఆయన వివరించారు.

గుజరాత్లో 2002నాటి అల్లర్ల అంశంపై మాట్లాడుతూ- ఆనాటి కల్లోల వాతావరణం గురించి శ్రీ మోడీ సమగ్రంగా వివరించారు. ఆనాడు కాందహార్ హైజాక్, ఎర్రకోటపై దాడి, 9/11 ఉగ్రవాద దాడులు వంటి అనేక జాతీయ, అంతర్జాతీయ సంక్షోభాలను గుర్తుచేశారు. రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రిగా తానెదుర్కొన్న ఉద్రిక్త వాతావరణం, సవాళ్లను ఆయన ప్రస్తావించారు. ముఖ్యంగా వినాశకర భూకంపం అనంతరం పునరావాసం-సహాయ కార్యక్రమాల పర్యవేక్షణ, విషాదకరమైన గోధ్రా అనంతర సంఘటనల తర్వాతి పరిస్థితులను చక్కదిద్దడం వంటి చర్యలు చేపట్టామని తెలిపారు.

2024 సార్వత్రిక ఎన్నికలను ఉదాహరణగా పేర్కొంటూ, భారతదేశంలో ఎన్నికల నిర్వహణలో ఉన్న ఉన్నతమయిన ప్రామాణికాలను ప్రధాని ప్రస్తావించారు. దేశంలో 98 కోట్ల మంది ఓటర్లున్నారని, ఇది ఉత్తర అమెరికా, యూరోపియన్ యూనియన్ జనాభాను కలిపినంత కంటే ఎక్కువ అనిఅన్నారు. వీరిలో 64.6 కోట్ల మంది ఎండవేడిని సైతం తట్టుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. భారత్లో పది లక్షలకు పైగా పోలింగ్ బూత్ లు, 2,500కు పైగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఉన్నాయని, ఇది ప్రజాస్వామ్య స్థాయిని తెలియజేస్తోందని అన్నారు.

తన నాయకత్వం గురించి చెబుతూ, ప్రధానమంత్రిగా కాకుండా "ప్రధాన సేవకుడిగా" గుర్తింపు పొందడానికే తాను ప్రాధాన్యం ఇస్తానని





తెలిపారు, 'సేవే తన పనిసూత్రం' అని ఆయనఅన్నారు. అధికారాన్ని కోరు కోవడం కంటే ఉత్పాదకత, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులను తీసు కురావడమే తన లక్ష్యమని, పేర్కొన్నారు. "నేను రాజకీయాల్లోకి అధికార క్రీడలు ఆడడానికి రాలేదు, సేవ చేసేందుకు వచ్చాను" అని అన్నారు.

అన్ని కాలాల్లోనూ గొప్ప గణిత శాస్త్రజ్ఞుల్లో ఒకరిగా పేరొందిన శ్రీనివాస రామానుజన్ పట్ల తనకున్న ప్రగాఢ గౌరవాన్ని వ్యక్తం చేసిన శ్రీ మోడీ, రామానుజన్ జీవితం, రచనలు సైన్స్ కు, ఆధ్యాత్మికతకు మధ్య ఉన్న లోతైన అనుసంధానాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. రామానుజన్ తన గణిత సంబంధిత ఆలోచనలను తాను పూజించిన దేవత ప్రేరణగా అందించినట్టు నమ్మేవారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇలాంటి ఆలోచనలు ఆధ్యాత్మిక క్రమశిక్షణ నుండి ఉద్భవిస్తాయని అన్నారు. తన నిర్ణయాలపై ప్రభావం చూపిన అంశాల గురించి మాట్లాడుతూ, తన ప్రస్తుత బాధ్యతలను చేపట్టే ముందు భారతదేశంలోని 85-90% జిల్లాల్లో విస్తృతంగా పర్యటించినట్టు ఆయన వివరించారు.ఈ అనుభవాలు గ్రామీణ స్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా అర్థం చేసుకునే అవకాశం ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

ఏఐని ప్రోత్సహించడంలో భారత్ పాత్రపై ప్రశ్నించగా.. "కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి ప్రధానంగా సమష్టి కృషి. ఏ దేశమూ ఏఐని పూర్తిగా సొంతంగా అభివృద్ధి చేసుకోలేదు" అని శ్రీ మోడీ స్పష్టంచేశారు. "ఏఐతో ప్రపంచం ఏదైనా చేయవచ్చు గాక.. కానీ భారత్ లేకుంటే అది అసంపూర్ణంగానే మిగిలిపోతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. నిర్దిష్ట సందర్భాల్లో వినియోగం కోసం కృత్రిమ మేధ ఆధారిత అనువర్తనాలపై భారత్ క్రియాశీల కృషిని, ప్రత్యేకమైన మార్కెట్ ఆధారిత నమూనాతో విస్తృత లభ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.




విద్య, పరీక్షలు, విద్యార్థుల విజయానికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ.. సమాజపు ఆలోచనా విధానం విద్యార్థులపై అనవసరమైన ఒత్తిడిని పెంచుతోందనీ.. పాఠశాలల్లో, కుటుంబాల్లో చాలావరకూ ర్యాంకులతోనే విజయాన్ని అంచనా వేస్తున్నారని శ్రీ మోడీ చెప్పారు. ఈ రకమైన ఆలోచనల వల్లే.. మొత్తం తమ జీవితాలకు పది, పన్నెండో తరగతుల పరీక్షలే మూలమని పిల్లలు భావిస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసమే భారత నూతన విద్యావిధానంలో విశేషమైన మార్పులను ప్రవేశపెట్టినట్టు ఆయన తెలిపారు. పరీక్షా పే చర్చా వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భారాన్ని తగ్గించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. "చాలా మంది చదువుల్లో ఎక్కువ మార్కులు పొందలేకపోయినా, క్రికెట్ లో సెంచరీ కొట్టగలరు. ఎందుకంటే వారి బలం అందులోనే ఉంది" అన్న ప్రధానమంత్రి.. పరీక్షలొక్కటే ఓ వ్యక్తి సామర్థ్యానికి ఏకైక కొలమానం కాకూడదని స్పష్టం చేశారు.

నిరాశావాదం, ప్రతికూలతలు తన మనస్తత్వం కాదన్న ప్రధాన మంత్రి.. భవిష్యత్తుపై ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. చరిత్ర నిండా సంక్షోభాలను అధిగమించి, మార్పులను అందిపుచ్చుకుని మానవాళి నిలిచిన తీరును ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "ప్రతీ యుగంలో నిరంతర స్రవంతిగా సాగే మార్పును అందిపుచ్చుకోవడం మానవ స్వభావం" అని ఆయన వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన ఆలోచన విధానాల నుంచి ప్రజలు బయటపడి మార్పును స్వీకరించగలిగితే అసాధారణ పురోగతి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు.

ఆధ్యాత్మికత, ధ్యానం, సర్వ జనుల సంక్షేమంపై మాట్లాడుతూ.. గాయత్రీ మంత్ర ప్రాశస్త్యాన్ని శ్రీ మోడీ వివరించారు. సూర్యుడి ప్రకాశవంతమైన తేజోశక్తికి సంకేతమైన గాయత్రీ మంత్రం ఆధ్యాత్మిక జాగరణకు శక్తిమంతమైన సాధనమని అభివర్ణించారు. అనేక హిందూ మంత్రాలు శాస్త్రయుతంగా, ప్రకృతితో విశేషంగా ముడిపడి ఉన్నాయని, ప్రతిరోజూ వాటిని జపించడం వల్ల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలను పొందవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ధ్యానం ద్వారా మనో వ్యాకులతలను అధిగమించి, ఈ క్షణాన్ని ఆస్వాదించేలా చేస్తుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.



# జాతీయోద్యమానికి నూతన జవసత్వాలు



1959 ఆగస్టు 24 నాటి పాంచజన్య హిందీ సాప్తాహిక్‌లో 'దైశికశాస్త్ర' గ్రంథాన్ని 'లోకమాన్యుని కలల్లో భారతదేశం' అన్న శీర్షికతో సమీక్షించిన వ్యాసం ప్రచురితమైంది. అందులో దీనదయాళు ఉపాధ్యాయ ఇలా వ్రాశారు: "జాతీయ భావము, సమన్వయము, సంతులనము, సర్వాంగీణ ఉన్నతి కావాలని కోరుకొనే వారందరూ పాశ్చాత్యదేశాలలోని భౌతికాభివృద్ధికి భారతదేశంలోని ఆధ్యాత్మిక వికాసానికి మధ్య సమన్వయం ఉండాలని కోరుతూఉంటారు. జీవితాన్ని భౌతిక సంబంధమైనది, ఆధ్యాత్మికసంబంధమైనది అంటూ రెండు భాగాలుగా విడదీయ లేము. తన ప్రవర్తనద్వారా సమాజాన్ని అభివృద్ధిపరచాలనే ప్రేరణ, సంకల్పము మనిషికి ఆధ్యాత్మికమైన ఆలోచనలనుండే లభిస్తుంది. సమాజం ఒడుదుడుకులు లేకుండా సమన్వ యాత్మకంగా నడిచిపోతున్నపుడు అటువంటి విలువలకు ప్రోత్సాహం లభిస్తుంది. సమాజ మనేది ఒక యంత్రం కాదు. కొన్ని విడిభాగాలను తీసుకొని వచ్చికూర్చి అమర్చినట్లుగా సమాజం ఏర్పడదు. పాశ్చాత్యులు నిర్దేశించుతున్న భౌతికాభివృద్ధి మార్గం సరైనది కాదని, దానిని అనుసరించడానికి మనం నిరాకరించేటట్లయితే, మరి మనం అనుసరించదగిన మార్గం ఏమిటి? మనదారిఏమిటో మనకు తెలియకుండాఉంది. దానిని వెదికి తెలుసుకో గలమన్న విశ్వాసమూ మనలో లేదు. ఆ కారణాన పాశ్చాత్య దేశాలు సాగించే ప్రచారానికి లోబడిపోయి, వారిని అనుకరిస్తూ పోతున్నాం. ప్రస్తుతం సమీక్షింపబడుతున్న ప్రతికశాస్త్రం' రచించటంలో రచయిత బద్రీశ తులధారియా లోకమాన్యుని 'కర్మయోగశాస్త్రం' తో బహుధా ప్రభావితులైనారు.

### 'నివృత్తి'నుండి ప్రవృత్తి వైపు

భగవద్గీతను ఆధారంచేసుకొని కర్మయోగాన్ని ప్రబోధించటంద్వారా ఆధ్యాత్మిక వాసనలు కల్గిన భారతదేశాన్ని లోకమాన్య తిలక్ 'నివృత్తి'నుండి ప్రవృత్తి వైపు నడిపించారు. హిమాలయాలలోని గుహలలో నిక్షిప్తమై ఉండిపోయిన భారతీయ సంస్కృతి యొక్క శాశ్వతమూల్యాలను ఆయన భారతదేశపు మైదాన ప్రాంతంలోకి తీసుకొని వచ్చి జాతీయోద్యమానికి నూతన జవసత్వాలను ప్రసాదించారు. 'దైశిక శాస్త్రము' 'కర్మయోగ శాస్త్రము' ఒకదానికొకటి పరిపూరకమైనవి. జాతీయ నిర్మాణకార్యానికి అంకితమైన కార్యకర్తలు ఈ రెండు గ్రంథాలనూ తప్పక చదవాలి. మనముందున్న అన్ని సమస్యలకూ ఈ గ్రంథాలు పరిష్కారాలను చూపించుతున్నవి." భారతీయ జాతీయ జీవనతత్త్వంలోని మౌలిక భావనలను ఈ రెండు గ్రంథాలూ అందిస్తున్నవని దీనదయాళు ఉపాధ్యాయకు దృఢవిశ్వాసం ఏర్పడింది.

### ఆదిశంకరాచార్యులు ధార్మిక పునరుజ్జీవనము

దీనదయాళు ఉపాధ్యాయ మానసిక నేపథ్యాన్ని, సైద్ధాంతిక నేపథ్యాన్ని గుర్తించాలంటే, మనం గతకాలంలో కొంచెం వెనుకకు వెళ్ళాలి. ఆదిశంకరాచార్యులవారి వ్యక్తిత్వాన్ని విశ్లేషించుతూ ఆనాటి బౌద్ధమతం సవాలును ఆదిశంకరులు ఎలా ఎదుర్కొన్నారో, సంప్ర దాయకంగా ఉన్న ఆచారాలను త్రోసిపుచ్చకుండానే, కాలానుగుణమైన మార్పులను ప్రవేశ పెట్టటంద్వారా వైదిక ధర్మాన్ని ఏ విధంగా పునఃప్రతిష్ఠితం చేశారో దీనదయాకు ఉపాధ్యాయ వివరించారు. రాష్ట్రధర్మ తొలిసంచికలో ప్రచురించిన వ్యాసంలో ఈ విషయమై ఆయన అభిప్రాయాలు వ్యక్తమౌతాయి. ఆయన పరంపరాగతంగా వచ్చిన విలువలను త్రోసిపుచ్చే వ్యక్తి కానప్పటికీ, అవసరమయ్యే మార్పులను ప్రవేశపెట్టుకోవలసిందేనని ఎంతగా తపించే వారో, ఆ వ్యాసంనుండి మనకు అవగతమౌతుంది. గౌతమబుద్ధుని గురించి, శంకరాచార్యుల గురించి ప్రస్తావించుతూ ఆ వ్యాసంలో దీనదయాళు ఉపాధ్యాయ ఇలా అంటారు:

'హిందూధర్మంలోని సమన్వయపరిచే ప్రవృత్తులకు ఉజ్జ్వలమైన ఉదాహరణమే శ్రీ శంకరులు. బుద్ధభగవానుడు వైదికధర్మంమీద దాడిచేసినప్పుడు, వైదికధర్మం ముక్కు మూసుకుని వూరికే కూచోలేదు. కాలగతిని గమనించింది. దానితోపాటు ఈ దాడి మూలంగా దేశానికి రానున్న హానికూడా గమనించింది. అంచేత వైదికధర్మాన్నిబలపరచటం, యుగాను కూలంగా దానిని తయారుచేయడం తమ కర్తవ్యమని వైదిక విద్వాంసులు భావించారు.

ఈ దండయాత్రకి కారణాలున్నూ వారు గ్రహించారు. అంతేకాదు, బౌద్ధధర్మంలోని మంచినీ వారు స్వీకరించారు. అంత మాత్రంతోనే ఆగిపోలేదు. బుద్ధ భగవానుడు విష్ణుమూర్తి అవతారమని శ్రీ శంకరుడు ప్రకటించాడు.

హిందూధర్మం కర్మకాండ నాశ్రయించిన ఏ కొద్దిమంది పండితులదో అయివుండలేదు. పైగా అతిసాధారణజనులు యావన్మందిదీ అయిపోయింది. ఈ పరివర్తన మూలంగా భారతదేశంలో బౌద్ధధర్మం అవసరంలేకుండా పోయింది. బౌద్ధమతంలో లభించే భక్తిభావము, నైతికతా ప్రజలకు హిందూధర్మంలో దొరుకుతూనే ఉంది. హిందూధర్మంలో పూర్వులమీద భక్తి, మాతృభూమి మీద మమతా, స్వాభిమానమూ, హిందూ ధర్మమూ ఒకదాని చేరిపోయాయి. బుద్ధభగవా

నుడు అవతారపురుషుడని శ్రీ శంకరు దగ్గర ఒకటి కంగీకరించాడు. అలాగే బౌద్ధుల శూన్య వాదంతో సమానమనిపించిన వేదాంతవాద మాయ న స్థాపించాడు. దాంతో బౌద్ధమతం స్వతంత్రం గా ఉండవలసిన అవసరంలేకుండా పోయింది. అది హిందూధర్మంలో కలిసిపోయింది.....

ప్రతిమతంముందూ ప్రతి సాంప్రదా యం ముందూ సమగ్రమైన భారత స్వరూపం ఉండనే ఉంది. వాటిలో ప్రతిదీ వైదిక ధర్మసాం ప్రదాయాలు నిలుపుతూనే భారతభూమి కీర్తి ప్రతి ష్ట వృద్ధిచేయడానికి ప్రయత్నిస్తూ ఉండేది. అయి తే, ఇలా ఒకేఆదర్శంతో పనిచేసేవాళ్ళలో పరస్ప ర సహకారమూ, ఐకమత్యమూ అవసర మౌతూ ఉండేవి. అందుచేత జాతీయభావం మరింత పెంచే విధంగా భిన్నభిన్న మతసంప్రదాయాల సమన్వయ ప్రవృత్తుల వికాసంకూడా ఈ యుగం లో జరిగింది. ఇలా సమన్వయం చేసిన కీర్తి అధికంగా శ్రీ శంకరులకు దక్కింది. ఈ సమన్వ యకార్యంలో కూడా దేశం యొక్క ఐక్యతమీద, అఖండత్వంమీద దృష్టినిలపటం జరిగింది. పడు గు పేకలా ఒకభావనాసూత్రం మగ్గంపట్టి వస్త్రం నేసినట్లయింది.

## ఐక్యత కోసం

అన్ని సంప్రదాయాల వాళ్ళలోనూ ఐక్యతస్థాపించటంకోసం మనలో త్రిమూర్తికల్పన జరిగింది. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులేర్పడ్డారు. ఒక్కపరబ్రహ్మం భిన్నరూపాలే ఈమూడు మూర్తు లు. శివకేశవుల్లో ఏ విధమైన విరోధమూ ఉండ కూడదు. అందుకని పురాణాలు శివుణ్ణి, కేశవుణ్ణి పరస్పరం భక్తుల్నిచేశాయి. శివుడు విష్ణుభక్తుడు, విష్ణుమూర్తి పాదాల్లో పుట్టిన గంగాదేవిని తన శిరస్సుమీద పెట్టుకున్నాడు. విష్ణుమూర్తి అవతార మైన శ్రీరాముడు శివుణ్ణి ఆరాధించిగాని తన జైత్ర యాత్రలో ముందుకుసాగలేదు. స్వయంగా తాని చ్చిన వరాలవల్ల భస్మాసురుడు, గజాసురుడు వంటి రాక్షసులతో ఇబ్బందులు ఏర్పడితే, విష్ణుభగ వానుడతని సహాయంకోసం పరుగెత్తాడు. గణపతి, శక్తి, శివుడు – వీళ్ళు ఒక కుటుంబం లో చేర్చబడ్డారు. ఇలా మన పురాణాలు అన్ని సంప్రదాయాల ఆరాధ్య దేవతల్నీ ఒకరితో ఒకరి





కి ముడిపెట్టి పరస్పరం ప్రేమ, సౌజన్యమూ నాటు కొనేటట్లు చేశాయి. శ్రీశంకరుడు పంచా యతన ప్రవేశపెట్టి ఈ సంబంధం మరింత దృఢపరిచాడు. దీని ప్రకారం ప్రతివాడూ 'ఈ అయిదుగురు దేవతల్నీ పూజించవచ్చు. ఈ విష్ణు వు, శివుడూ, శక్తి, గణపతి, సూర్యుడు ఈ యుగం లోని సమన్వయం, ఒర్పు వంటి పరిణామమే భారతీయులు ఎల్లకాలము ప్రేమతోను, సౌహార్ధం తోనూ ఉండడానికి కారణమైంది.

ఈ యుగంలో భగవద్గీతకు మహత్తర మైన స్థానం లభించింది. శ్రీ కృష్ణభగవానుడు భగవద్గీతలో కర్మ, భక్తి, జ్ఞానములను చక్కగా సమ న్వయించాడు. శ్రీశంకరాచార్యులు కూడా స్వయం గా తన జీవితంలో జ్ఞానము, కర్మ, భక్తి ఈ మూ డింటినీ సమన్వయించారు. ఆయన ప్రయత్నం వల్లనే ప్రస్థానత్రయానికి గౌరవం లభించింది. ప్రస్థానత్రయానికి గౌరవం కలిగించి, వేదవిరోధు లైన బౌద్ధుల దురాగ్రహంనుండి బైటపడ్డారాయ న. ఈ ప్రస్థానత్రయమైన ఉప విషత్తులు, బ్రహ్మ సూత్రాలు, భగవద్గీత–వీటి జ్ఞానంతో వేదాత్మ చైతన్యవంతం చేశాడాయన.

## భారతీయ పదజాలం

ప్రజాస్వామ్యము, సమాజవాదము మొదలైన భావనల రూపురేఖల గురించి, విస్తృతి గురించి, వాటివల్ల రాగల పర్యవసానాల గురించి అధ్యయ నంచేస్తూ, అందుకోసం ఎవరినో ప్రశ్నిస్తూ, సమా చారం సేకరించుకొంటూ ఉండే సమయంలో ఈ కల్పనలకు ఆయన ఎంత విలువ ఇచ్చారనే అంశానికి అవి భారతీయ జీవనవిలువలకు ఎంత సన్నిహితంగా ఉన్నవనేది గీటురాయిగా ఉ ండేది. ఆయన ఆలోచనలకు కేంద్రబిందువు మన సనాతనమైన విలువలను పునఃప్రతిష్ఠితం చేసుకోవాలి, అయితే ఇప్పటికాలానికి తగినట్లు గా ఎన్నిమార్పులు అవసరమో, అన్ని మార్పులు చేసుకోవాలి. అవసరమైతే మళ్ళీ మళ్ళీ మార్చుకో వాలి. ఈదృష్టితో ఆయన శంకరాచార్యులు, లోక మాన్యతిలక్, స్వామిదయానందులవంటి మహా త్ములు, సంస్కర్తల సైద్ధాంతిక భావజాలములను కూడా పరిశీలిస్తుండేవారు. మార్పులు కాలాను గుణంగా రావటంసరే, ఆ కాలంలోని విజ్ఞుల చిత్తసంస్కారం ఆధారంగా మార్పులు జన జీవి తంలో ప్రవేశించుతాయి. కాబట్టి దీనదయాళు ఉపాధ్యాయ రాజకీయరంగానికిచ్చిన ఒరవడిని అధ్యయనం చేయటంలో ఆయన ఏయే రీతుల లో, ఏయేవిధాల ఆలోచించారో, అది కూడా తెలుసుకోవటం అవసరమౌతుంది. ఆ దృష్టితో మరికొన్ని అంశాలు కూడా ఇక్కడ ప్రస్తావించ బడుతూ ఉన్నవి. 'దైశికశాస్త్ర' గ్రంథంలో శ్రీ తులధారియా దేశభక్తి, జాతీయభావము, స్వాతం త్ర్యము, భారతదేశము వంటి భావనలను సనా తన ఆలోచనలకోణం నుండి ప్రస్తావించారు. ఉ దాహరణకు ఆ గ్రంథంలోని తొలి అధ్యాయం దేశభక్తి శీర్షికతో ఉంది. దేశభక్తిని గురించిన వివిధ అంశాలను వివరించే సందర్భంలో ఆనాడు భారతదేశంలో ఉన్న పరిస్థితులు ప్రస్తావించబడినవి. ♣♣♣

# నీటి సంరక్షణ అత్యంత ఆవశ్యకం



**30 మార్చి 2025 న జరిగిన 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమం యొక్క 120 వ భాగంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రసంగం పాఠం**

ఈరోజు చైత్ర మాస శుక్ల పక్ష పాడ్యమి. నేటి నుండి చైత్ర నవరాత్రి ప్రారంభమవుతుంది. భారతీయ నూతన సంవత్సరం కూడా నేటి నుంచే ప్రారంభమవుతోంది. ఈసారి విక్రమ సంవత్సరం 2082 ప్రారంభమవుతోంది. ఈరోజుతో పాటు వచ్చే కొద్ది రోజుల్లో మన దేశంలోని వివిధ రాష్ట్రాలలో నూతన సంవత్సరం ప్రారంభమవుతోంది. ఈ సందేశాలన్నీ నూతన సంవత్సర శుభాకాంక్షలకు సంబంధించినవి. ప్రజలు నాకు వివిధ భాషలలో శుభాకాంక్షలు పంపారు.

మిత్రులారా! ఈ రోజు ఉగాది పండుగను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చాలా ఘనంగా జరుపుకుంటున్నారు. మహారాష్ట్రలో ఈరోజు గుడి పడ్వ జరుపుకుంటున్నారు. వైవిధ్య భరితమైన మన దేశంలో వచ్చే కొద్ది రోజుల్లో అస్సాం 'రోంగాలి బిహు', బెంగాల్ 'పొయిలా బోయిషాఖ్', కాశ్మీర్ 'నవ్రేహ్' జరుపుకుంటాయి. అదేవిధంగా ఏప్రిల్ 13- 15 తేదీలమధ్య దేశంలోని వివిధ ప్రాంతాలలో పండుగల వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈద్ పండుగ కూడా వస్తోంది. అంటే ఈ నెల మొత్తం పండుగలు, వేడుకలతో నిండి ఉంటుంది. ఈ పండుగల సందర్భంగా దేశప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

పిల్లలు సంవత్సరంలో ఈ సమయం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తారు. నాకు చిన్నప్పటి రోజులు గుర్తుకు వచ్చాయి. నేను, నా స్నేహితులు రోజంతా ఏదో ఒక అల్లరి చేసేవాళ్ళం. కానీ అదే సమయంలో మేం నిర్మాణాత్మకమైన పనులు కూడా చేసేవాళ్ళం. నేర్చుకునేవాళ్ళం. వేసవి రోజులు ఎక్కువ ఉంటాయి. పిల్లలు ఎంతో నేర్చుకోవచ్చు. వేసవి కాలం ప్రారంభమైన వెంటనే ప్రతి నగరం, గ్రామంలో నీటిని ఆదా చేయడానికి సన్నాహాలు ప్రారంభమవుతాయి. అనేక రాష్ట్రాల్లో నీటి సేకరణ, నీటి సంరక్షణకు సంబంధించిన పనులు కొత్త ఊపును పొందాయి. జలశక్తి మంత్రిత్వ శాఖ, వివిధ స్వచ్ఛంద సంస్థలు ఈ దిశలో పనిచేస్తున్నాయి. నీటి సంరక్షణ మనకు సమాజానికి అత్యవసరం. గత 7-8 సంవత్సరాలలో కొత్తగా నిర్మించిన ట్యాంకులు, చెరువులు, ఇతర నీటి రీఛార్జ్ నిర్మాణాల ద్వారా 11 బిలియన్ క్యూబిక్ మీటర్లకు పైగా నీటిని సంరక్షించాం. ఇప్పుడు మీరు 11 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి పరిమాణం ఎంత అని ఆలోచిస్తారు.

భాక్రానంగల్ ఆనకట్టలో పేరుకుపోయిన నీటి చిత్రాలను మీరు చూసి ఉంటారు. ఈ నీరు గోవింద్ సాగర్ సరస్సును ఏర్పరుస్తుంది. ఈ సరస్సు పొడవు 90 కిలోమీటర్ల కంటే ఎక్కువ. ఈ సరస్సులో కూడా 9-10 బిలియన్ క్యూబిక్ మీటర్ల కంటే ఎక్కువ నీటిని సంరక్షించలేం. కేవలం 9-10 బిలియన్ క్యూబిక్ మీటర్లు! వారి చిన్న ప్రయత్నాల ద్వారా దేశవాసులు దేశంలోని వివిధ ప్రాంతాలలో 11 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని సంరక్షించగలిగారు - ఇది గొప్ప ప్రయత్నం కదా!

కొన్ని రోజుల కిందట ముగిసిన ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో ఆటగాళ్లు మరోసారి తమ అంకితభావం, ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈసారి ఈ ఆటలలో గతంలో కంటే ఎక్కువ మంది ఆటగాళ్ళు పాల్గొన్నారు. పారా స్పోర్ట్స్ ఎంత ప్రజాదరణ పొందుతున్నాయో దీన్ని బట్టి తెలుస్తుంది. ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో పాల్గొన్న అందరు ఆటగాళ్లను వారి గొప్ప కృషికి నేను అభినందిస్తున్నాను.

మిత్రులారా! ఢిల్లీలో జరిగిన మరో గొప్ప కార్యక్రమం ప్రజలను ఎంతో ప్రేరేపించింది. వారిలో ఉత్సాహాన్ని నింపింది. ఫిట్ ఇండియా కార్నివాల్ మొదటిసారిగా ఒక వినూత్న ఆలోచనగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి సుమారు 25 వేల



మంది ఇందులో పాల్గొన్నారు. వారందరిదీ ఒకే లక్ష్యం – ఫిట్‌గా ఉండటం, ఫిట్‌నెస్ గురించి అవగాహన కల్పించడం.

భారతీయ సంస్కృతిని పరిరక్షించడానికి సంవత్స రాలుగా పనిచేస్తున్న ఇలాంటి సంస్థలు ప్రపం చంలో చాలా ఉన్నాయి. అలాంటి ఒక సంస్థ – 'సింగపూర్ ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ'. భార తీయ నృత్య సంగీత సంస్కృతులను పరిరక్షించ డంలో నిమగ్నమై ఉన్న ఈ సంస్థ 75 సంవత్స రాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం గారు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్థ ప్రయత్నాలను ఆయన ఎంతో అభినందించారు. ఈ బృందానికి నా శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను.

వస్త్ర వ్యర్థాలు యావత్ ప్రపంచానికి ఆందోళన కలిగించే ప్రధాన కారణంగా మారాయి. ఈ రోజుల్లో పాత దుస్తులను వీలైనంత త్వరగా పార వేసి కొత్తవి కొనుక్కోవడం అనే ట్రెండ్ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోంది. మీరు ఇకపై ధరించని పాత బట్టలు ఏమవుతాయో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అవి వస్త్ర వ్యర్థాలుగా మారుతు న్నాయి. ఒక పరిశోధన ప్రకారం వస్త్ర వ్యర్థాల లో ఒకశాతం కంటే తక్కువ మాత్రమే కొత్త దుస్తు లలో రీసైకిల్ అవుతున్నాయి. ఇది ఒక శాతం కంటే తక్కువ! ప్రపంచంలో అత్యధిక వస్త్ర వ్యర్థా లు ఉత్పత్తిఅయ్యే దేశాలలో భారత దేశం మూడ వది. దీని అర్థం మనం కూడా ఒక పెద్ద సవాలు ను ఎదుర్కొంటున్నాం. కానీ ఈ సవాలును ఎదు ర్కోవడానికి మన దేశంలో అనేక ప్రశంసనీయ మైన ప్రయత్నాలు జరుగుతున్నందుకు నేను సం తోషంగా ఉన్నాను. అనేక భారతీయ స్టార్టప్‌లు వస్త్ర రికవరీ సౌకర్యాలపై పనిచేయడం ప్రారంభించాయి.

కొన్ని నగరాలు వస్త్ర వ్యర్థాలను పరిష్కరించడం లో కూడా కొత్త గుర్తింపును పొందుతున్నాయి. హర్యానాలోని పానిపట్ వస్త్ర రీసైక్లింగ్‌కు ప్రపం చ కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.



బెంగుళూరు కూడా వినూత్న సాంకేతిక పరిష్కా రాలతో తనదైన ప్రత్యేక గుర్తింపును సృష్టిస్తోంది.

## మన్ కీ బాత్'

సగానికి పైగా వస్త్ర వ్యర్థాలు అక్కడే సేకరిస్తారు. ఇది మన ఇతర నగరాలకు కూడా ఆదర్శం. అదేవిధంగా తమిళనాడులో తిరుపూర్ వ్యర్థ జల శుద్ధి, పునరుత్పాదక శక్తి ద్వారా వస్త్ర వ్యర్థాల నిర్వహణలో నిమగ్నమై ఉంది.
ఈరోజుల్లో ఫిట్‌నెస్‌తో పాటు లెక్కింపు కూడా పెద్ద పాత్ర పోషిస్తోంది. ఒక రోజులో ఎన్ని అడు గులు నడిచామో, ఎన్ని కేలరీలు తిన్నామో, ఎన్ని కేలరీలు ఖర్చయ్యాయో లెక్కింపు. ఇన్ని లెక్కల మధ్య మరో కౌంట్‌డౌన్ ప్రారంభమవు తోంది. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కౌంట్‌డౌన్! ఇప్పుడు యోగా దినోత్సవానికి 100 రోజుల కన్నా తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉంది. మీరు ఇప్పటివరకు మీ జీవితంలో యోగాను భాగం చేసుకోకపోతే ఇప్పుడే చేయండి. ఇప్పటి కైనా సమయం మించిపోలేదు. మొదటి అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని 10 సంవత్సరాల క్రితం 2015 జూన్ 21వ తేదీన జరుపుకు న్నాం. ఇప్పుడు ఈ దినోత్సవం ఒక భారీ స్థాయి యోగా పర్వదిన రూపాన్ని సంతరించుకుంది. ఇది భారతదేశం నుండి మానవాళికి లభించిన ఒక విలువైన బహుమతి. ఇది భవిష్యత్ తరాల కు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 2025 యోగా దినోత్సవ ఇతివృత్తంగా 'యోగా ఫర్ వన్ ఎర్త్– వన్ హెల్త్ ' అనే అంశాన్ని నిర్ణయించారు. అంటే మనం యోగా ద్వారా యావత్ ప్రపంచా న్ని ఆరోగ్యవంతంగా ఉంచాలనుకుంటున్నాం. నేడు ప్రపంచవ్యాప్తంగా మన యోగా, సాంప్రదా యిక వైద్యాల పట్ల ఆసక్తి పెరుగుతుండటం మనందరికీ గర్వకారణం. యోగా, ఆయుర్వేదా లను అద్భుతమైన ఆరోగ్య మాధ్యమంగా భావిం చి పెద్ద సంఖ్యలో యువత వాటిని అవలంబిస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశం చిలీ లాగా. అక్క డ ఆయుర్వేదం బాగా ప్రాచుర్యం పొందుతోంది. గత సంవత్సరం నేను బ్రెజిల్ పర్యటన సంద ర్భం గా చిలీ అధ్యక్షుడిని కలిశాను. ఆయుర్వేదా నికి ఉన్న ఈ ప్రజాదరణ గురించి మా మధ్య చాలా చర్చ జరిగింది. నాకు సోమోస్ ఇండియా అనే జట్టు గురించి తెలిసింది. స్పానిష్‌లో దీని అర్థం 'మేం భారత దేశం' అని. ఈ బృందం దాదాపు దశాబ్ద కాలంగా యోగా, ఆయుర్వేదా లను ప్రోత్సహించడంలో నిమగ్నమై ఉంది. వారి దృష్టి చికిత్సతో పాటు విద్యా కార్యక్రమాలపై కూడా ఉంది. వారు ఆయుర్వేదం, యోగాలకు సంబంధించిన సమాచారాన్ని స్పానిష్ భాషలోకి అనువదిస్తున్నారు. గత సంవత్సరం గురించి మాట్లాడుకుంటే దాదాపు 9 వేల మంది వారి వివిధ కార్యక్రమాలు, కోర్సులలో పాల్గొన్నారు. ఈ బృందంతో అనుబంధంగా ఉన్న ప్రతి ఒక్కరినీ వారి ప్రయత్నాలకు నేను అభినందిస్తున్నాను.

# ప్రజారోగ్య పరిరక్షణలో జాతీయ ఆరోగ్య మిషన్ అద్భుత విజయాలు



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంలో, వ్యాధుల నియంత్రణ, నివారణలో అద్భుత ఫలితాలు సాధించింది. మాతాశిశు మరణాల రేటు, శిశు మరణాల రేటు, ఐదేళ్ళ ఏళ్లలోపు పిల్లల మరణాల రేటు, మొత్తం సంతానోత్పత్తి రేటు, టీబీ, మలేరియా, కాలా అజార్, డెంగ్యూ, క్షయ, కుష్టు, వైరల్ హెపటైటిస్ వంటి వ్యాధుల నియంత్రణ, నివారణ, జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన కార్యక్రమం వంటి కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ప్రధాన పాత్ర నిర్వహించింది. మానవ వనరులను విస్తరించడంలో, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో, ఆరోగ్య అత్యవసర పరిస్థితులకు సమగ్ర ప్రతిస్పందనను పెంపొందించడంలో నిరంతర ప్రయత్నాల ద్వారా జాతీయ ఆరోగ్యమిషన్ దేశంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి గణనీయంగా దోహదం చేసింది. గత మూడేళ్లలో మాతా శిశు ఆరోగ్యం, వ్యాధి నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో సహా బహుళరంగాలలో ఎన్‌హెచ్‌ఎం గణనీయమైన పురోగతిని సాధించింది. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా మరింత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులో ఉంచడంలో మిషన్ కీలక పాత్ర పోషించింది.

ఆరోగ్య సంరక్షణ రంగంలో మానవ వనరులు గణనీయంగా పెరగడం ఎన్‌హెచ్‌ఎం సాధించిన కీలక విజయం. 2021-22 ఆర్థిక సంవత్సరంలో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు (జీడీఎంఓలు), నిపుణులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆయుష్ వైద్యులు, అనుబంధ ఆరోగ్య కార్యకర్తలు, ప్రజారోగ్య మేనేజర్లతో సహా 2.69 లక్షల మంది అదనపు ఆరోగ్య కార్యకర్తలను నియమించడానికి ఎన్‌హెచ్‌ఎం వీలు కల్పించింది. అదనంగా 90,740 మంది కమ్యూనిటీ హెల్త్ అధికారులను (సీహెచ్ఓ) నియమించారు. తరువాతి సంవత్సరాలలో ఈ సంఖ్య మరింత పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 4.21 లక్షల మంది అదనపు ఆరోగ్య సంరక్షణ నిపుణులు చేరారు. ఇందులో 1.29 లక్షల మంది సీహెచ్ఓలు ఉన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1.38 లక్షల మంది సీహెచ్ఓలతో సహా 5.23 లక్షల మంది ఆరోగ్య కార్యకర్తలు చేరారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో ఈ ప్రయత్నాలు గణనీయంగా దోహదం చేశాయి.

కోవిడ్-19 మహమ్మారికి ప్రతిస్పందనగా ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎన్‌హెచ్ఎం ప్రణాళిక కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆరోగ్య కార్యకర్తలను ఉపయోగించడం ద్వారా, జనవరి 2021, మార్చి 2024 మధ్య 220 కోట్లకు పైగా కోవిడ్-19 వ్యాక్సిన్ డోసులను అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ముఖ్య భూమిక పోషించింది. అదనంగా ఎన్‌హెచ్‌ఎం కింద రెండు దశల్లో అమలు చేసిన ఇండియా కోవిడ్-19 ఎమర్జెన్సీ రెస్పాన్స్ అండ్ హెల్త్ సిస్టమ్స్ ప్రిపేర్డ్నెస్ ప్యాకేజీ (ఈసీఆర్ పీ) మహమ్మారిని సమర్థంగా నిర్వహించడానికి, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సహాయపడింది. ఎన్‌హెచ్ఎం కృషి ఫలితంగా భారత్ ముఖ్యమైన ఆరోగ్య సూచికల్లో కూడా గణనీయమైన ప్రగతిని సాధించింది.

**సత్యమూర్తి**
**భాజపా**
**నాయకులు**



2014-16లో ప్రతి లక్ష జననాలకు 130గా ఉన్న ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్) 2018-20 నాటికి ప్రతి లక్షకు 97 కి, అంటే 25 శాతం తగ్గింది. 1990తో పోలిస్తే ఇది 83 శాతం తగ్గింది. ఇది ప్రపంచ స్థాయి అయినా 45 శాతం తరుగుదలతో పోలిస్తే ఎంతో ఎక్కువ. అయిదు ఏళ్ల లోపు పిల్లల మరణాల రేటు 2014లో ప్రతి 1,000 జననాలకు 45 ఉండగా, 2020 నాటికి 32 కి తగ్గింది. ఇది 1990 నుండి ప్రపంచ స్థాయి 60 శాతం తరుగుదల తో పోలిస్తే 75 శాతం అధిక తరుగుదలను సూచిస్తుంది. శిశు మరణాల రేటు (ఐఎంఆర్) కూడా 2014లో ప్రతి వెయ్యి జననాలకు 39గా ఉండగా, 2020 నాటికి 28కి తగ్గింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS-5) ప్రకారం, మొత్తం సంతానోత్పత్తి రేటు (TFR) 2015లో 2.3 నుండి 2020లో 2.0 కు తగ్గింది. ఈ మెరుగుదల 2030 కంటే ముందే మాతా, శిశు, పిల్లల మరణాలపై భారతదేశం తన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునే దిశలో ఉందని

సూచిస్తోంది. వివిధ వ్యాధుల నిర్మూలన, నియంత్రణలో కూడా ఎన్‌హెచ్‌ఎం కీలక పాత్ర పోషించింది. ఉదాహరణకు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం కింద క్షయవ్యాధి వ్యాప్తి 2015లో లక్ష జనాభాకు 237 నుంచి 2023లో 195కు తగ్గింది. అదే కాలం లో మరణాల రేటు 28 నుండి 22కు తగ్గింది. మలేరియా విషయానికొస్తే 2022లో మలేరియా కేసుల గుర్తింపు 32.92 శాతం పెరగ్గా, కేసులు 9.13 శాతం పెరిగాయి. మలేరియా మరణాలు 2021తో పోలిస్తే 7.77 శాతం తగ్గాయి. 2022తో పోలిస్తే 2023 సంవత్సరంలో మలేరియా గుర్తింపు, కేసులు వరుసగా 8.34 శాతం, 28.91 శాతం పెరిగాయి. కాలా-అజర్ నిర్మూలన ప్రయత్నాలు కూడా విజయవంతమయ్యాయి, 2023 చివరి నాటికి 10,000 జనాభాకు ఒక కేసు కంటే తక్కువ కేసుల లక్ష్యాన్ని 100 శాతం స్థానిక బ్లాకులు సాధించాయి. ఇంటెన్సివ్ మిషన్ ఇంద్రధనుష్ (ఐఎంఐ) 5.0 కింద మీజిల్స్ (పొంగు)-రూబెల్లా నిర్మూలన కార్యక్రమంలో 34.77 కోట్ల మంది పిల్లలకు టీకాలు వేసి, 97.98 శాతం కవరేజీని సాధించారు.

ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాల విషయానికి వస్తే 2022 సెప్టెంబర్‌లో ప్రారంభించిన ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో 1,56,572 మంది నిక్షయ్ మిత్ర వాలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకున్నారు. వారు 9.4 లక్షల మందికి పైగా టీబీ రోగులకు సహాయాన్ని అందిస్తున్నారు. ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమాన్ని (పీఎంఎన్‌డీపీ) కూడా విస్తరించారు. దీని కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో 62.35 లక్షలకు పైగా హీమో డయాలసిస్ సెషన్లు జరిగాయి. దీని వల్ల మొత్తం 4.53 లక్షలకు పైగా డయాలసిస్ రోగులకు ప్రయోజనం చేకూరింది. అంతేకాకుండా 2023లో ప్రారంభించిన జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన కార్యక్రమం కింద గిరిజన ప్రాంతాల్లోని 2.61 కోట్ల మందికి పైగా వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిగాయి. 2047 నాటికి సికిల్‌సెల్ వ్యాధిని నిర్మూలించే లక్ష్యంతో ఈ మిషన్ పని చేస్తోంది. డిజిటల్ మాధ్యమంగా జరిగే ఆరోగ్య కార్యక్రమాలపై కూడా ప్రధానంగా కేంద్రం దృష్టి సారించింది. 2023 జనవరిలో యూ-విన్ ప్లాట్‌ఫారం ప్రారంభించడం వల్ల దేశమంతటా గర్భిణీ స్త్రీలు, శిశువులు, పిల్లలకు సకాలంలో టీకాలు అందాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ ప్లాట్‌ఫారం 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 65 జిల్లాలకు విస్తరించింది. తక్షణ (రియల్ టైమ్) వ్యాక్సినేషన్‌ను గుర్తించేందుకు ఈ ప్లాట్‌ఫారం రోగనిరోధక టీకాల కవరేజీని మెరుగుపరిచింది.

జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాల కింద ప్రజారోగ్య సదుపాయాలను ప్రమాణీకరించడంతో సహా ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై ఎన్‌హెచ్‌ఎం దృష్టి సారించింది. మార్చి 2024 నాటికి 7,998 ప్రజారోగ్య కేంద్రాలు ధ్రువపత్రాలు అందుకున్నాయి. వీటిలో 4,200 కంటే ఎక్కువ జాతీయ స్థాయి ధ్రువీకరణ పొందాయి. అంతేకాకుండా అనేక రకాల ఆరోగ్య సేవలను అందించే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏఏఎం) కేంద్రాల సంఖ్య 2023-24 చివరి నాటికి 1,72,148 కు పెరిగింది. ఇందులో 1,34,650 కేంద్రాలు 12 రకాల కీలక ఆరోగ్య సేవలను అందిస్తున్నాయి. నిరంతరం పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఫస్ట్ రిఫరల్ యూనిట్లను ఏర్పాటు చేయటం ద్వారా అత్యవసర సేవలను మెరుగుపరిచేందుకు కూడా ఎన్‌హెచ్‌ఎం చర్యలు చేపట్టింది. 2024 మార్చి నాటికి 12,348 పీహెచ్‌సీలను 24ఐ7 సేవలు అందించే కేంద్రాలుగా మార్చింది. దేశవ్యాప్తంగా 3,133 ఎఫ్ఆర్‌యూలు పని చేస్తున్నాయి. అదనంగా మొబైల్ మెడికల్ యూనిట్ల (ఎంఎంయూ)ను కూడా పెంచింది. మారుమూల, వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రస్తుతం 1,424 ఎంఎంయూలు పని చేస్తున్నాయి. 2023లో ఎంఎంయూ పోర్టల్‌ను ప్రారంభించటంతో గిరిజన సమూహాలకు సంబంధించి వివిధ ఆరోగ్య సూచికల విషయంలో పర్యవేక్షణ, సమాచార సేకరణను మరింత మెరుగుపడింది. పొగాకు వాడకం, పాముకాటు వంటి ప్రజారోగ్య సమస్యలపై కూడా ఎన్?హెచ్ఎం దృష్టిపెట్టింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహించటం, పొగాకు నియంత్రణ చట్టాల అమలు ద్వారా ఎన్‌హెచ్‌ఎం గత దశాబ్దంలో పొగాకు వాడకాన్ని 17.3 శాతం తగ్గించడంలో తనవంతు పాత్రను పోషించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాముకాటు విషయంలో అవగాహన, నివారణ, నిర్వహణపై దృష్టి సారిస్తూ పాముకాటు విషప్రభావాన్ని తగ్గించేందుకు జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించారు.

ఎన్‌హెచ్‌ఎంలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు భారత్ ఆరోగ్య సంరక్షణ రంగంలో భారీ మార్పులకు దారితీశాయి. మానవ వనరులను పెంచటం, ఆరోగ్య రంగ చర్యల ఫలితాలను మెరుగుపరచడం, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం ద్వారా ఎన్‌హెచ్‌ఎం దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులో ఉండేలా చేయటమే కాకుండా నాణ్యతను మెరుగుపరుస్తూనే ఉంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డీజీ) సాధించే దిశగా గణనీయమైన పురోగతితో అడుగులు వేస్తున్న భారత్ 2030 గడువు కంటే ముందే తన ఆరోగ్య లక్ష్యాలను సాధించే దిశలో పయనిస్తోంది. జిల్లా ఆసుపత్రుల స్థాయి వరకు గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా బలహీన వర్గాలు ఉపయోగించుకునేలా అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించే లక్ష్యంతో పనిచేసే ప్రజారోగ్య వ్యవస్థలను తయారు చేయాలన్న లక్ష్యంతో 2005లో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ప్రారంభమైంది. 2012లో జాతీయ పట్టణ ఆరోగ్యమిషన్ (ఎన్‌యూహెచ్ ఎం)ను రూపొందించి ఎన్ఆర్‌హెచ్‌ఎంను పునర్వ్యవస్థీకరించారు. అప్పటి నుంచి ఎన్ఆర్‌హెచ్‌ఎం, ఎన్‌యూహెచ్‌ఎం అనే రెండు ఉప మిషన్‌లతో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కొనసాగుతోంది.

తరువాయి 49లో....

# లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటోన్న భారత్




మహారాష్ట్రలోని బారామతిలో ఒక చిన్న రైతు కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి వ్యవసాయం రూపురేఖల్ని మార్చివేస్తున్నాడు. ఈ అసాధారణ ప్రయత్నం ఇప్పుడు మన కళ్ల ఎదుట రూపుకడుతున్నది. ఎరువుల వాడకం తగ్గిపోయింది. నీటిని సమర్థంగా వినియోగిస్తున్నారు. అలాగే అధిక దిగుబడి సుసాధ్యం అయింది. ఇదంతా ఏఐ వల్లనే! భారతదేశంలో ఏఐ సృష్టిస్తున్న విప్లవంలో ఇది ఒక భాగం మాత్రమే. అధునాతన సాంకేతికతలు, ఆవిష్కరణలు ఇకఎంతమాత్రం ప్రయోగశాలలకే పరిమితం కావు. సాధారణ పౌరుల జీవితాలను అవి సమూలంగా మార్చివేస్తున్నాయి. రేపటి రోజున జరగబోయే పెనుమార్పులకు బారామతి రైతు కథ ఒక సూక్ష్మరూపం – అంటే .. 2047 వికసిత భారత్ దిశగా మనం వేస్తున్న తొలి అడుగులు.

డిజిటల్ గమ్యందిశగా మనప్రయాణం వేగవంతమవుతోంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), ఏఐ, సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీపై ప్రధానంగా దృష్టిసారించిన భారత్ తన డిజిటల్ భవిష్యత్తును స్వయంగా రూపొందించుకుంటున్నది. దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న భారత్, ఇప్పుడు హార్డ్‌వేర్ తయారీలో కూడా పెద్ద అంగలు వేస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తూ ఐదు సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. నేడు భారతదేశం ప్రధానఎగుమతుల్లో తొలి మూడూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులే. అలాగే ఈ సంవత్సరం మరో అద్భుతం జరగబోతున్నది. మొట్టమొదటి 'మేక్ ఇన్ ఇండియా' చిప్‌ను మనం ఆవిష్కరించబోతున్నాం.

**ఏఐ రూపకల్పన, కంప్యూట్, డేటా, ఆవిష్కరణలు :** సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ దన్నుగా, భారతదేశపు సాంకేతిక విప్లవాన్ని డీపీఐ ముందుకు తీసుకువెళుతోంది. భారత్ తనదైన ఏఐ సాంకేతికత వ్యవస్థ ద్వారా దానిని ప్రజాస్వామ్యీకరిస్తూ అందరికీ అందుబాటులోకి తెస్తోంది. ఈ విషయంలో 18,000లకు పైగా గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూలు) గల భారత కామన్ కంప్యూట్ సౌకర్యం కీలక మైలురాయిగా నిలుస్తుంది. గంటకు 100 రూపాయల కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉండడం ద్వారా, పరిశోధకులు, అంకురసంస్థలు, విద్యావేత్తలు, ఇతర సంబంధిత వ్యక్తులకు అత్యాధునిక పరిశోధనలను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యమైన ప్రాథమిక నమూనాలు, అనువర్తనాలు సహా ఏఐ–ఆధారిత వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి జీపీయూలను సులభంగా వినియోగించేందుకు ఇది వీలు కల్పిస్తుంది. వైవిధ్యమైన, అధిక –నాణ్యమైన డేటాతో ఏఐ నమూనాలకు శిక్షణ ఇవ్వడానికి భారత్ పెద్ద ఎత్తున వ్యక్తిగతేతర అనామక డేటా సెట్‌లను రూపొందిస్తోంది. పక్షపాతాన్ని తగ్గిస్తూ, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది, అలాగే ఇది ఏఐ వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమగ్రంగా అందరికీ చేరుస్తుంది. ఈ డేటాసెట్‌లు వ్యవసాయం, వాతావరణ అంచనాలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి వివిధ రంగాల్లో ఏఐ–ఆధారిత పరిష్కారాలను రూపొందించేందుకు వీలు కల్పిస్తాయి. భారత అవసరాలకు అనుగుణంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్ఎమ్‌లు), సమస్యకు సంబంధితమైన నిర్దిష్ట ఏఐ పరిష్కారాల వంటి సొంత ప్రాథమిక నమూనాల అభివృద్ధిని భారత ప్రభుత్వం అందిస్తుంది. ఏఐ పరిశోధనను ప్రోత్సహించడం కోసం అనేక ఎక్సలెన్స్ కేంద్రాలు కూడా ఏర్పాటయ్యాయి.

**అశ్వినీ వైష్ణవ్,**
**ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి**




**డిజిటల్ ఆవిష్కరణల కోసం భారత డీపీఐ ఒక బ్లూప్రింట్ :** డీపీఐ కోసం భారత్ తొలిసారిగా చేసిన కృషి ప్రపంచ డిజిటల్ రంగాన్ని గణనీయంగా మార్చివేసింది. కార్పొరేట్ లేదా ప్రభుత్వ నియంత్రిత నమూనాల మాదిరిగా కాకుండా, భారత్‌లోని అద్భుతంగా చేపట్టిన ప్రభుత్వ–ప్రైవేట్ విధానం ద్వారా ఆధార్, యూపీఐ, డిజీలాకర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ రంగంలోని నిపుణులు డీపీఐ ఆధారంగా – వినియోగదారుల హితమైన, అప్లికేషన్ ఆధారిత పరిష్కా

రాలను రూపొందిస్తూ అద్భుతంగా ఆవిష్కరణలు చేస్తున్నారు. యూపీఐ, డిజీలాకర్ వంటి ఆర్థిక, పాలనాపరమైన వేదికలను అద్భుతమైన పరిష్కారాలతో ఏకీకృతం చేస్తున్నారు. ఈ నమూనా ఇప్పుడు ఏఐ శక్తితో మరింత బలోపేతం అవుతున్నది. జీ20 సదస్సులో భారత డీపీఐ విధానం పట్ల ప్రపంచం అంతా ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ నమూనాను అనుసరించాలనే కోరికను వివిధ దేశాలు వ్యక్తం చేశాయి. భారత యూపీఐ చెల్లింపు వ్యవస్థకు జపాన్ పేటెంట్ మంజూరు చేసింది. దీనిని ఎంత వరకైనా విస్తరించడానికి అవకాశం ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం.

**సంప్రదాయం, సాంకేతికతల సంగమంగా మహాకుంభ్ :** ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద సామాజిక వేడుకల్లో మొదటిది అయిన మహాకుంభ్ సజావుగా, విజయవంతంగా నిర్వహించడం కోసం భారత్ తన డీపీఐ, ఏఐ ఆధారిత నిర్వహణా విధానాన్ని ఉపయోగించుకుంది. ప్రయాగ్‌రాజ్ లోని రైల్వే స్టేషన్లలో జనసమూహానికి ఇబ్బందులు లేకుండా చేయడానికి ఏఐ -ఆధారిత సాధనాలు రైల్వే ప్రయాణీకుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాయి. కుంభ్ సహాయక్ చాట్ బాట్‌లో ఏకీకృతం చేసిన భాషిణి వాయిస్ – ఆధారంగా తప్పిపోయిన వారిని కనుగొనే అవకాశం లభించింది. రియల్-టైమ్ అనువాదం అలాగే బహుభాషా సహాయాన్ని అందించింది. భారతీయ రైల్వేలు, ఉత్తరప్రదేశ్ పోలీసులు సహా వివిధ విభాగాలు పరస్పర సహకారంతో సమస్యలకు త్వరిత పరిష్కారం కోసం కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరించారు. డీపీఐని ఉపయోగించడం ద్వారా, మహాకుంభ్ సాంకేతికత ఆధారిత నిర్వహణలో ప్రపంచస్థాయి ప్రమాణాలను నిర్దేశించింది. దీనిని మరింత సమ్మిళితంగా, సమర్థంగా, సురక్షితంగా చేసింది.

**భవిష్యత్తుకు సిద్ధంగాఉన్న శ్రామికశక్తిని రూపొందించడం :** డిజిటల్ విప్లవానికి భారత శ్రామిక శక్తి ప్రధాన కేంద్రంగా ఉంది. దేశంలో వారాని



కో కొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటవుతూ, ప్రపంచ పరిశోధన, అభివృద్ధి, సాంకేతిక అభివృద్ధికి ప్రధాన గమ్యస్థానంగా భారత్ స్థితిని బలోపేతం చేస్తుంది. అయితే, ఈ వృద్ధిని కొనసాగించడానికి విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో నిరంతర పెట్టుబడుల అవసరం ఎంతైనా ఉంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 ప్రకారం, ఏఐ, 5జీ, సెమీకండక్టర్ రూపకల్పన వంటి అంశాలను చేర్చుతూ విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలను మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వం ఈ సవాలును సమర్థంగా పరిష్కరిస్తోంది. పట్టభద్రులు ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో ఉద్యోగాలను ప్రారంభించేలా చేసి, విద్య, ఉపాధి మధ్య అంతరాన్ని ఇది తగ్గిస్తోంది.

**ఏఐ నియంత్రణ కోసం ఆచరణీయ విధానం :** భవిష్యత్తుకు సిద్ధంగాఉన్న శ్రామికశక్తిని రూపొందిస్తున్న భారత్ తన ఏఐ నియంత్రణ విధానంతో బాధ్యతాయుతంగా విస్తరించే ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది. ఆవిష్కరణలను అణచివేసే 'హెవీ -హ్యాండెడ్' నియంత్రణ విధానం లేదా కొంత మంది చేతుల్లో అధికారాన్ని కేంద్రీకరించే 'మార్కెట్-ఆధారిత పాలన' వలె కాకుండా, భారత్ ఆచరణాత్మకమైన, సాంకేతిక-చట్టపరమైన విధానాన్ని అనుసరిస్తోంది. ఏఐ సంబంధిత ఇబ్బందులను పరిష్కరించడానికి చట్టంపై మాత్రమే ఆధారపడకుండా, ప్రభుత్వం సాంకేతిక రక్షణ చర్యల్లోనూ పెట్టుబడులు పెడుతోంది. డీప్ ఫేక్స్, గోప్యతా సమస్యలు, సైబర్ భద్రతా ముప్పులను పరిష్కరించే సాధనాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు, ఐఐటీల్లో ఏఐ-ఆధారిత ప్రాజెక్టులకు నిధులు సమకూరుస్తోంది. ఏఐ ప్రపంచ పరిశ్రమల పునర్నిర్మాణాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో, ఆవిష్కరణలను పెంపొందించే నియంత్రణ విధానాలను కొనసాగిస్తూనే సమ్మిళిత వృద్ధికి సాంకేతికతను ఉపయోగించుకోవాలనే స్పష్టమైన దార్శనికతతో భారత్ ముందుకు వెళ్తోంది. కానీ విధానాలు, మౌలిక సదుపాయాలకు అతీతంగా, ఈ పరివర్తన మన ప్రజల కోసమేననేది గమనించాల్సిన విషయం.

**47 వ పేజీ తరువాయి....**

జాతీయ ఆరోగ్య మిషన్‌ను 2017 ఏప్రిల్ 1 నుంచి 2020 మార్చి 31 మధ్య కొనసాగించేందుకు 2018 మార్చి 21న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. 2021 మార్చి 31 లేదా 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వచ్చే వరకు జాతీయ ఆరోగ్య మిషన్‌ను కొనసాగించేందుకు (మధ్యంతర పొడిగింపు) ఆర్థిక మంత్రిత్వ శాఖ, వ్యయ విభాగం 2020 జనవరి 10 న ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఎం ప్రకారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు(యూటీ) ఆర్థిక, సాంకేతిక మద్దతును అందిస్తుంది. తద్వారా జిల్లా ఆసుపత్రుల వరకు, ముఖ్యంగా పేద, బలహీన వర్గాలకు అందుబాటులో, అందుబాటు ధరల్లో, బాధ్యతాయుతమైన, సమర్థమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తోంది. మెరుగైన ఆరోగ్య మౌలిక సదుపాయాలు, మానవ వనరులను పెంచటం, గ్రామీణ ప్రాంతాల్లో సేవలను అందించటాన్ని మెరుగుపరచటం ద్వారా గ్రామీణ ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సేవల్లో అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అవసరాన్ని బట్టి సహాయాన్ని అందించటం, అంతర్గత సమన్వయం, వివిధ విభాగాల మధ్య సమన్వయం, వనరులను సమర్థంగా ఉపయోగించుకునేందుకు జిల్లా స్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని వికేంద్రీకరిస్తోంది.

# ఎస్సీ వర్గీకరణకు ఓకే



ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికను కూటమి ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టింది. మండలిలో చర్చ జరగలేదు. అందువల్ల శాసనసభలోనూ తీర్మానం చేయకుండా దీనిపై ఆర్డినెన్స్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. రాజీవ్ రంజన్‌మిశ్రా ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికను ముందుగా రాష్ట్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఏకసభ్య కమిషన్ రాష్ట్రంలోని ఎస్సీలను గ్రూప్ -1, 2, 3లుగా విభజించింది. గత ఏడాది నవంబరు 15న ఏక సభ్య కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం 2 నెలల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా రాష్ట్రంలోని ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ సంఘాలు, మేధావులు, ఉద్యోగుల నుంచి వినతులు తీసుకుని తుది నివేదికను ప్రభుత్వానికి అందచేశారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ 59 ఉపకులాలను మూడు కేటగిరీలుగా విభజించి రిజర్వేషన్లను కేటాయించింది. దాని ప్రకారం.. 8శాతం పోస్టులు మాలలు, ఉప కులాలు, ఆరు శాతం మాదిగలు, ఉపకులాలు, 1 శాతం రెల్లి సామాజిక వర్గానికి వస్తాయి. మూడూ కలిపితే 15 శాతం అవుతుంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ మేరకు శాసనసభ, మండలిలో తీర్మానం చేద్దామని ప్రభుత్వం భావించినా మండలిలో అనుకూల వాతావరణం లేకపోవడం, మండలిలో చర్చకు అనుమతి ఛైర్మన్ ఇవ్వకపోవడంతో ప్రభుత్వంకూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. పాలకపక్షం.. శాసనసభలోనూ తీర్మానం చేయలేదు. ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలుకు రంగం సిద్ధం చేసింది. కమిషన్ నివేదికను ఇప్పటికే సభకు సమర్పించిన నేపథ్యంలో...సిఫారసుల సారాంశాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు వివరించనున్నారు. అసెంబ్లీ ప్రొరోగ్ కాగానే ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ అమలు చేయాలని భావిస్తున్నారు. 2011 జనాభాలెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2026 జనగణన తర్వాత జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు భాజపా మద్దతు

హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చారు. దాంతో ఈ ప్రక్రియ వేగవంతం అయింది. తర్వాత 2024 ఆగస్టులో ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. మొదటిసారిగా దళితుడు బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన ఘనత భాజపాదే. దళిత వ్యక్తి రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఎస్టీ మహిళను రాష్ట్రపతిని చేశారు. అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిని చేశారు. ఆయనకు భారతరత్న ప్రకటించారు. భాజపానే అంబేద్కర్‌కు భారతరత్న ప్రదానం చేసింది. వాజపేయి హయాంలో అంబేద్కర్ ఫొటో పార్లమెంట్‌లో పెట్టారు. అంబేద్కర్ జీవితంలో సంబంధం ఉన్న స్థలాలను ప్రార్థనా స్థలాలుగా మోడీ ప్రభుత్వం అభివృద్ధి చేసింది.






గిర్ అభయారణ్యంలో ప్రధాని
నరేంద్రమోడీ పర్యటన

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.

Postal Regd No. VJ/222/2023-25
Date of Publication 28 -3-2025
Date of Posting 3 -4 -2025




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com